



## అంగరంగ వైభవంగా ప్రారంభమైన యాదగిరీషుని వార్షిక బ్రహ్మోత్సవాలు

-ఆకట్టుకున్న గరికపాటి నర్సింహారావు ప్రవచనాలు

16వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 02, మార్చి 2025 16 పేజీలు





# కొత్త ఉపాధ్యాయులకు.. శిక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపే లక్ష్యం

నూతన బోధనా పద్ధతులపై దృష్టి

నూతన విద్యా విధానంతో పోటీ పడాలి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న శిక్షణ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) రోజురోజుకూ టెక్నాలజీ పెరుగుతుంది. విద్యా విధానంలో కూడా నూతన సాంకేతికతను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఇప్పటికే డిజిటల్ క్లాసులు కొనసాగుతున్నాయి. డిజిటల్ క్లాసుల పట్ల విద్యార్థులు ఆకర్షితులవుతున్నారు. ప్రభుత్వం కూడా విద్యా విధానంలో నూతన విధానాలకు శ్రీకారం చుడుతుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానాన్ని పటిష్టపరిచేందుకు ప్రైవేటు రంగంతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వము అడుగులు వేస్తుంది. ఇప్పటికే మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ డిజిటల్ క్లాసులు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ అల్పాహారం పంపిణీ తదితర కార్యక్ర మాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించేందుకు కూడా పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే మారుతున్న విద్యా విధానంతో కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులు పోటీ పడాలని భావిస్తూ డిఎస్సి 2024లో ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రభుత్వము శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించి కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫిబ్రవరి 28న కొత్త ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. శనివారం శిక్షణ ఇచ్చారు. ఈనెల 3 తో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల శిక్షణ ముగుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ 2024లో 10000 మంది ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా ఎంపికయ్యారు. జిల్లాల వారీగా ఈ శిక్షణ కొనసాగుతుంది. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యాబోధన ఉండాలని ప్రభుత్వము భావిస్తూ శిక్షణ ఇస్తుంది. కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నారు. సదరు పరిజ్ఞానాన్ని విద్యార్థులపై ప్రయోగించి వారిని చదువులో మంచి నైపుణ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులకు శిక్షణలో తెలియజేస్తున్నారు. ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు స్కూల్ అసిస్టెంట్లు భాషా పండితులకు శిక్షణ ఇచ్చేందుకు అధికారులు నిర్ణయించారు. ఆ తర్వాత మార్చి 10 నుంచి 12 వరకు స్పెషల్ ఎడ్యుకేషన్

2 లో..




రైతులకు తప్పని రుణమాఫీ తిప్పలు

రుణమాఫీల ప్రక్రియ ఇప్పట్లో పూర్తి అయ్యేనా ?

స్పష్టత ఇవ్వని అధికారులు

క్షేత్రస్థాయిలో గందరగోళం

# బ్యాంకు లెక్కలన్నీ.. చిక్కులే

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో సుమారుగా 17,040 గ్రామాల్లో రుణమాఫీ నిధులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 8 నెలలు గడిచిపోతున్నా .. రుణమాఫీ నిధుల జమపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా పోవడంతో క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. సహకార సంఘాల్లో పంట

భువనగిరి, ప్రభాతవార్త : ఏడాది కావస్తున్నా రుణమాఫీ నిధుల చిక్కులు మాత్రం వీడడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు, అందుకు అవసరమైన కసరత్తును పూర్తి చేస్తున్నట్లు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిన క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఇప్పటికి రుణమాఫీ నిధులను నాలుగు విడతల్లో జమ చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మాత్రం నేటికి రూ.50వేల లోపు రుణాలు పొంది, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో చోటు దక్కిన ఏడాది కావస్తున్నా నిధులు జమకు నోచుకోకుండా పోయిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి.

2 లో..



2వ పేజీలో..

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో .. పొరపాట్లు జరగొద్దు

జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 1

శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వేర్ హౌసింగ్ గోదాములో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నియమించిన అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓట్ల లెక్కింపు కు నియమించిన సిబ్బంది కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి చివరి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఫామ్ 16 సరిపోల్చుకోవటం , బ్యాలెట్ బాక్స్ లను అభ్యర్థులు, వారి ఏజెంట్ల ఎదురుగా సీలు తీయడం, సంబంధిత ఫారాలలో సంతకం చేయడం వంటి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ఓట్లు చెల్లని ఓట్లు విషయంలో సందేహాలు వచ్చినట్లయితే ఏ ఆర్ ఓ లేదా

## కొత్త ఉపాధ్యాయులకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

పీఈటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. సీనియర్ అధ్యాపకులకు రిసోర్స్ పర్సన్ గా ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్స్ 2024 డీఎస్సీలో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 12 వరకు విడతల వారీగా శిక్షణ జరుగుతుంది. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో ఉపాధ్యాయులు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు చదువులో మంచి పరిజ్ఞానాన్ని పొందేలా చూడాల్సిన అవసరం ఉంది. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు విద్యార్థులతో పోటీపడే అవకాశం ఉంటుంది. ఒకే ఉపాధ్యాయుడు కలిగిన పాఠశాలల్లో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులను కూడా శిక్షణకు రప్పించి శిక్షణ ఇస్తున్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి అక్కడ పనిచేస్తున్న కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుడిని శిక్షణకు పంపారు. విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయం ఉన్నత అధికారులు ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సదరు ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ ప్రైవేటు పాఠశాలల వైపు విద్యార్థులు చూడకుండా ప్రభుత్వ పాఠశాలలవైపు చూసేలా చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు నూతన బోధన పద్ధతులను అవలంబించాలని సూచిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక పాఠశాలలు 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 217ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 72,658 విద్యార్థులు చదువుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో 1226 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత 229 ఉన్నత పాఠశాల లు ఉన్నాయి.88,806 మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాల లు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 55,204 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆయా పాఠశాలలో కొత్తగా నియామకమైన ఉపాధ్యా యులందరికీ శిక్షణ ఇస్తూ అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠ శాలలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని శిక్షణలో వివరి స్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ తదితర అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు మరలే విధంగా చూడాలని శిక్షణలో తెలియజేస్తున్నారు. అంతేకాకుండా పాఠ్య ప్రణాళికలు నూతన పద్ధతుల్లో రూపొందించటము మూల్యాంకన విధానంలో మార్పులు డిజిటల్ విధానంలో బోధన తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాల నిర్వహణ యుడైస్లో విద్యార్థుల వివరాల నమోదు తదితర అంశాలను కొత్త టీచర్లకు శిక్షణలో వివరిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ బోధనలో కీలకపాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో కొత్త టీచర్లు కొత్త టెక్నాలజీ తో పోటీపడి నేర్చుకునే పద్ధతులు అనుసరించాల్సి ఉంది. ఈ క్రమంలో శిక్షణను విద్యాశాఖ అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టెక్నాలజీ బోధనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కనీసం వచ్చే విద్యా సంవత్సరం నుండి అయినా ఏఐ టెక్నాలజీ పూర్తిస్థాయిలో అమలు చేసేలా ప్రణాళిక బద్ధంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఆన్లైన్ ద్వారా ఎన్నో మెలకువలు ఉపాధ్యాయులు నేర్చుకోవాలని శిక్షణలో తెలుపుతున్నారు. ఈనెల 12న ఆయా క్యాడర్ల ఉపాధ్యాయుల శిక్షణ ముగియగానే ఏఐపై పూర్తిస్థాయి అవగాహన ఉపాధ్యాయులు పొందేలా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు. ఏది ఏమైనాప్పటికీ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి ప్రభుత్వ పాఠశాలలను అగ్రభాగాన నిలిపేందుకు ప్రభుత్వము అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారు.

## బ్యాంకు లెక్కలన్నీ చిక్కులే ..

(మొదటి పేజీ తరువాయి..)

రుణాలు పొందిన రైతుల వివరాలను కేవైసీలను నమోదు చేయడంతో ఆపరేటర్లు చేసిన తప్పిదాలకు అనేకమంది రైతులు రుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందకుండా పోయారు. ప్రభుత్వం ఒకవైపు రుణమాఫీ నిధుల ప్రక్రియలో ఏ ఒక్క అర్హత కలిగిన రైతులకు రుణమాఫీ జరగలేదని ఫిర్యాదులు రావద్దంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన బ్యాంకర్లు చేసిన తప్పిదాలను సరిచేయడానికి స్పష్టమైన విధివిధానాలు జారీ చేయకపోవడంతో తాము ఏమీ చేయలేమని క్షేత్రస్థాయిలోని బ్యాంకు సిబ్బంది చేతులు ఎత్తేస్తున్నారు. ప్రభుత్వం 4 విడతలుగా రుణమాఫీ నిధులను విడుదల చేసినా తమకు 50వేల లోపు పంట రుణాలు పొందిన ఎందుకు మాఫీ జరగడం లేదంటూ సంబంధిత అధికారులు నిలదీస్తే సరైన సమాధానం చెప్పకుండా చేతులు ఎత్తేస్తున్నారే తప్ప స్పష్టమైన పరిష్కార మార్గం చూపకపోతుండడంతో అన్నదాతలు అధికార యంత్రాంగంపై దుమ్మెత్తి పోస్తున్నారు. కేవైసీ నమోదు చేయడంలో దొర్లిన తప్పిదాల ఫలితంగా కుటుంబాలకు సంబంధం లేని ఇతర మండలాల రైతుల వివరాలు జమ కావడంతో అనేక రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులు అందని ద్రాక్షలా మారాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు 76,204 మంది రైతులకు రూ.624,92,45,073లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఇందులో మొదటి విడత 36,001 మందికి రూ.197,88,85,210, రెండవ విడతలో 19,660 మంది రైతులకు రూ.192,10,18,531, మూడవ విడత 12,923 మంది రైతులకు రూ.163,83,27,037లు, నాలుగవ విడత 7620 మంది రైతులకు రూ.7,11, 14,295ల చొప్పున రుణమాఫీ నిధుల రైతుల ఖాతాలో జమ అయ్యాయి. వాస్తవంగా నవంబర్ 30, 2024న సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.2లక్షల లోపు రుణాలు కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన జారీ చేసి మూడు నెలలు గడిచిపోతున్నా ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకమంది రైతులకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమకు నోచుకోకుండా పోవడంతో క్షేత్రస్థాయిలో రైతుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంబంధించి కేవైసీలో నమోదులో దొర్లిన తప్పులను సరిచేసి ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ నిధులను సకాలంలో రైతుల ఖాతాలో జమ చేసి క్షేత్రస్థాయిలో నెలకొన్న ఆందోళనలకు ఏ మేరకు చెక్ పెడతారో వేచి చూడాల్సిందే.

## ఈ నెల 4న సృజన టెక్‌ఫెస్ట్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

విద్యార్థిని, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను గుర్తించి వెలికి తీయడానికి, సాంకేతిక విద్యాశాఖాధికారి తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సృజన టెక్‌ఫెస్ట్‌ను నిర్వహిస్తుంది. ఈ తరుణంలో జిల్లా స్థాయి టెక్‌ఫెస్ట్ యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రాంగణంలో ఈ నెల 4వ తేదీన జరగనుంది. పూర్వ నల్గొండ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్స్ నుంచి ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్ విభాగానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్నారు. ఇందులో ప్రదర్శించే ప్రాజెక్టుల నుంచి ఒక ఉత్తమ ప్రాజెక్టును ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిచండం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. మార్చి 01 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పొరపాట్లకు తావు ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ దగ్గర నివృత్తి చేసుకోవాలని, అలాగే మొదటి ప్రాధాన్యత ఓటు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ,వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్, ఏఆర్ఓ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రారంభమైనది మొదలు కౌంటింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయా సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై కులంకషంగా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జులు, రో ఆఫీసర్లు, అసిస్టెంట్ రో ఆఫీసర్లు , డ్రం ఇన్చార్జులు, పీజియన్ హోల్ ఇన్చార్జిలు,రిపోర్టింగ్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## మూసీ పునర్జీవంపై రాష్ట్ర సీఎం దృష్టి సారించాలి

**-రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :



మూసీ పునర్జీవం, సుందరీ కరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరిపి మూసీ శుద్ధికరణ, ప్రక్షాళనపై డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలోని ఎస్.ఆర్.ఎస్. గార్డెన్ లో సిపిఎం జిల్లా నాయకత్వస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి జండా ఆవిష్కరణ చేసి అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్భాటంగా తీసుకున్న మూసి ప్రక్షాళన అనే అంశాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుంది కానీ మూసిని ఆధారం చేసుకుని మూసి ఇరువైపులా జీవిస్తున్న పేద మధ్యతరగతి ప్రజల నివాస ప్రాంతాలను కూల్చడం సరైనది కాదని, అదేవిధంగా మూసి ఆధారిత ప్రాంతాలలో పెరుగుతున్న పరిశ్రమల కాలుష్యాన్ని నివారించకుండా రోజురోజుకు పెరిగిపోతున్న పరిశ్రమల వ్యర్థాలను మూసిలో కలపడం మూలంగా నీటి కాలుష్యం పెరిగి ప్రజలకు అనేక రకాల చర్మవ్యాధులు, గర్భకోశ వ్యాధులు, క్యాన్సర్ లాంటి అనేక రకాలైన జబ్బులు వస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం మూసీ కాలుష్యం నివారణకు సమగ్రమైన సర్వే చేసి వాటిని నివారణకు అన్ని రాజకీయ చర్చించి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ మాట్లాడుతూ పోచంపల్లి ప్రాంతం మొత్తం మూసీ ప్రాజెక్టు ఆధారితంగా రైతులు తమ పంటలను సాగు చేస్తూ జీవిస్తున్నారని, వ్యవసాయం ఆధారపడి కూలీలు, వృత్తిదారులు కూడా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ శుద్ధీకరణకు అవసరమైన చోట ఈటిపీలు, ఎస్టిపీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన కోసం రాన్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , దుబ్బాక జగన్,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి , అందెల జ్యోతి శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల మల్లారెడ్డి, బాత్క బిక్షపతి, నర్సింహ, అశోక్ తో పాటు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు: మార్కెట్ చైర్మన్



*హాలియా, ప్రభాతవార్త, మార్చి 1:*

క్రీడా పోటీల ద్వారా వ్యక్తులు, గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా అనుమల మండలం పేరూరు గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, కోలాటం, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి తుంగతుర్తి, రెండో బహుమతి అనుముల, మూడో బహుమతి ఆలగడప, నాలుగో బహుమతి అజార్ గూడెం 5వ బహుమతి కొట్టాల, ఆరో బహుమతి మల్లేపల్లి, ఏడవ బహుమతి పేరూరు, ఎనిమిదో బహుమతి మోడల్ కాలేజ్ నిడమనూరు లు, ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం పోటీలు మొదటి బహుమతి సంధ్య సూర్యాపేట, రెండో బహుమతి చిరంజీవి ఛేవేళం, మూడో బహుమతి కొక్కు శంకర్ పేరూరు, నాలుగో బహుమతి పరమేష్ నల్గొండ, 5వ బహుమతి దుబ్బ రామచంద్రం మదారిగూడెం , ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి విజయ కుమారి మిర్యాలగూడ, రెండో బహుమతి నిమ్మల విజయలక్ష్మి చిలకాపురం, మూడో బహుమతి జానపాటి నాగలక్ష్మి పేరూరు, నాలుగో బహుమతి తాళ్లపల్లి సంధ్య త్రిపురారం, ఐదో బహుమతి కే సువర్ణ నిడమనూరు, ఆరో బహుమతి జానపాటి కావ్య పేరూరు లు గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ రేక్కల కొండారెడ్డి, సిఐ అర్కా పల్లి ఆంజనేయులు, చిట్టి పోరి యాదగిరి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, కంసాని చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, కొండూరు శోభన్ బాబు, చవ్వకుల రాజు, యడవల్లి రాంబాబు, చెరుకూరి కిరణ్ కుమార్, గార్లపాటి శేఖర్, ఆలయ ధర్మకర్తల శీనయ్య, పెద్ద నరసింహా, యడవల్లి సునీత, జానపద వెంకన్న, కొండోజు సైదాచారి, ఆంగోతు పాండు నాయక్, గౌస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*పెద్ద అడిశర్లపల్లి,మార్చి 01, ప్రభాత వార్త:*



౭మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం లో భాగంగా శనివారం నాడు నాయకులుగా ,అధికారులుగా వేషాదరణ గావించి ఒక్కరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని కొనసాగించారు, విద్యార్థులు ఉపాధ్యాయులుగా, నాయకులుగా అయిన వేళ స్వపరిపాలన దినోత్సవం మండలంలోని ప్రజలను అలరించింది,ఈ సందర్భంగా మండల విద్యాధికారిగా ఏ. సాత్విక్, ప్రధానోపాధ్యాయులుగా ఆర్, కృష్ణ, జిల్లా కలెక్టర్ గా బి. ఇందు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు పిట్టల సాంబ, విద్యాశాఖ మంత్రిగా ఆర్. కోటేష్, ఎమ్మెల్యేగా ఎ. సంతోష్, జడ్పిటిసిగా శివరాం, డీఈవోగా వెంకటేష్, డిప్యూటీ డిఈఓ గా తనుశ్రీ, జాయింట్ కలెక్టర్ గా ఎన్. ఆకాష్, ఎస్పీగా శివ, డీఎస్పీగా నానాజీ, ఎస్సైగా అరవింద్, ఎమ్మార్వో గా సురేష్, ఎంపీడీవో గా యోగి ప్రసాద్, ఎంపిటీసీగా చరణ్, గ్రామ సర్పంచ్ గా బుయ్య అభిషేక్ పాత్రలను పోషించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు జినుకల శ్రీనివాస్, జీవన్, నర్సిరెడ్డి ,ఎం. శ్రీను, బాలకృష్ణ, ఎల్లయ్య, నాగమణి, సువర్ణ, నియామత్, సరిత, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి ।** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఈరోజు ఉదయం 11 గంటలకు ఈఈ/25 మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వ హించటం జరిగింది, నందికొండ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా సయ్యద్ షబ్బీర్, వైస్ ప్రెసిడెంట్ గా షేక్ గౌస్, సెక్రటరీగా షేక్ అస్గర్ లు ఎన్నికయ్యారు, జాయింట్ సెక్రటరీలు గా సుభాని, కాసిం( చంటి), అబ్దుల్ గని , ట్రెజరర్



గా రహమత్ అలీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముజ్జు బాయ్, కాసిం( వాటర్ ప్లాంట్), నజీర్ (బిల్డర్), ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లు గా నజీర్, షరీఫ్, అన్వర్ కమిటీ అడ్వైజర్లుగా ఇక్బాల్, హమీద్ ఎన్ని కయ్యారు, ఈ కార్యక్రమంలో నందికొండ ముస్లిం మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

### నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు

**అనంతగిరి మార్చి 01 ప్రభాత వార్త:** ఎనిమిదేళ్ల మైనర్ బాలికపై అత్యాచార యత్నం చేసిన వ్యక్తిపై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి (40) శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో ఇంటి పక్కన మహిళలు పరిగెత్తుకుని రావడంతో నిందితుడు పరారయ్యాడు.విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో పోలీసులను ఆశ్రయించి సదరు బాలిక సోదరి పిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## నేరస్తుడికి కఠిన కారాగార శిక్ష,జరిమానా

*మర్రిగూడ,1మార్చి.,ప్రభాతవార్త:*

శివన్నగూడెం గ్రామానికి చెందిన చింతకుంట్ల నర్సిరెడ్డి 2017 సంవత్సరం మే నెలలో అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురిచేయగా,బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా,నల్లగొండ జడ్జి కులకర్ణి విశ్వనాద్ దిలీప్ వాదనలు ముగించి సదరు వ్యక్తి చింతకుంట్ల నర్సిరెడ్డికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష,వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి శనివారం మర్రిగూడ మండల విలేకరులతో ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

*చండూరు,1మార్చి,ప్రభాతవార్త:*



చండూరు మండలంలోని కొండాపురం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం కొండాపురం గ్రామంలో 7 క్వింటాళ్ల రేషన్ బియ్యంను నారాయణపురం మండలం,వాక్య తండాకు చెందిన వంకుడోత్ శ్రీధర్ అనే వ్యక్తి కొండపురం గ్రామంలో కొనుగోలు చేసి తన వాహనంలో తీసుకెళుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నేడు వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవము

*నిడమనూరు ప్రభాతవార్త మార్చి1*




మండల కేంద్రంలోని గోవింద మాంబ సహిత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం10.45న గంటలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటనలు పేర్కొంది. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ 6 గంటలకు గణపతి పూజ స్వామివార్లకు పంచామృతాభిషేకం ఏడు గంటలకు ఎదురుకోళ్ల అనంతరం 10.45 గంటలకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం చేపట్టనున్నారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని అందుకుగాను ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

# కూలీల ఆటో బోల్తా

### ఒక మహిళ మృతి, పలువురు గాయాలు

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి।** మహిళా కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా.. ఒకరు మృతి చెందగా, పలువురు గాయాలయ్యాయి ఘటన. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో వేంపాడు సమీపంలోని స్టేజి వద్ద శనివారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో చోటు చేసుకుంది. నిడమనూరు పోలీసులు తెలిపిన ప్రకారం త్రిపురారం మండలం కోమటి గూడెం చెందిన 11 మంది మహిళా కూలీలు వ్యవసాయ పనుల కోసం ఆటోలో హాలియా వైపు వెళ్తున్నారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మేకల లక్ష్మమ్మ55 అనే మహిళ మృతి చెందారు. ఆటో డ్రైవర్ నాగరాజు తో పాటు మరికొంత మహిళలు 1. అనుముల సుజాత2. జొన్నలగడ్డ మోనిక3. గజ్జి జ్యోతి,4 గజ్జి కలమ్మ, 5. నక్క శ్రీలత6. అనుముల కృష్ణయ్య,7. మేకల మోనిక8. గజ్జి హేమలత 9 నక్క సైదమ్మ10. నక్క లక్ష్మమ్మ మహిళా కూలీలు గాయపడ్డారు శనివారం ఉదయం త్రిపురారం మండలం కోమటి గూడెం చెందిన మహిళ కూలీలు వ్యవసాయ పనుల కోసం ఆటోలో పెద్దవూర మండలం తిమ్మాపురం గ్రామానికి వెళ్తున్నారు. వేంపాడు స్టేజి వద్ద సమీపంలోని మూలమలుపు వద్ద లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో ప్రమాదం జరిగిందని స్థానికులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా దావాఖానకు తరలించారు. ఆటో ప్రమాదం ఘటనపై అనుముల కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఆటో డ్రైవర్ మేకల నాగరాజు పై కేసు నమోదు చేసినట్లు నిడమనూరు ఎస్సై గోపాలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి




**నడిగూడెం, మార్చి1, ప్రభాతవార్త:**
మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో శనివారం రైతు సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సభ్యత్వంలో పాల్గొని మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని టెక్నికల్ కారణాలు చూపి రైతు భరోసా నిధులు ఎకరం లోపు ఉన్న వారి కూడా రాలేదని ఆయన అన్నారు. ఆరు గాలం కష్టపడి ఎండనకా వాననకా, చేమటోడ్చి కష్టపడి పనిచేస్తున్న రైతుకు,కనీసం మిర్చి పత్తి వరి ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులను మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినాయని ఆయన అన్నారు. స్వామి నాదన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికి మూడోసారి అధికారంలోకి వచ్చినా కూడా ఆ సిఫారసులను నేటికీ ఆమోదించటం కానీ అమలు చేయడం కానీ చేయలేదని ఆయన అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఢిల్లీ నడిబొడ్డున సంవత్సరాలు తరబడిగా రైతులు పోరాటాలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం రైతు లతోగానీ,రైతు నాయకులతో గానీ చర్చలు జరపలేదని, కనీసం గిట్టుబాటు ధరను ఇవ్వలేదని,రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చులకనకు ఇది నిదర్శనం అన్నారు.అంబానీ ఆదానీలకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, అందరికి అన్నం పెట్టే రైతుల పట్ల ఇటువంటి విధానాన్ని అవలంబించడం దారుణమని ఆయన అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా రైతుల ఎరువుల, మరియు ఇతర పెట్టుబడి ధరలు, రోజు రోజుకు పెరిగి పోతున్నాయని వాటి ధరలు తగ్గాలన్న, రైతులు ఎదుర్కొంటున్న, సమస్యలు పరిష్కారం కావాలన్నా,రైతులు మొత్తం ఐక్యమై పోరాటాలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేఖ తిరపయ్య, సంపత్ పిచ్చయ్య, నాగయ్య, వెంకట్, వెంకయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం



**మునగాల మార్చి 1 ప్రభాతవార్త**
మందకృష్ణ మాదిగఆదేశాల మేరకు మునగాల మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్యమాదిగ అధ్యక్షతన అమరవీరులదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శిలు కొత్తపల్లి అంజయ్యమాదిగ,పాతకోట్ల నాగరాజుమాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం ద్వారా ఏబిసిడి వర్గీకరణ కోసం గత ప్రభుత్వాలను ముచ్చెమటలు పట్టించారు.ఏబిసిడి వర్గీకరణ కోసం అనేక మంది ప్రాణ త్యాగంచేశారన్నారు. వారిత్యాగాల ఫలితమే ఈరోజు ఏబిసిడి వర్గీకరణ కోసం చట్టం రాబోతుంది,వారి త్యాగాలనుస్మరించుకుంటూ ఘనంగానివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో ఎం.ఎస్. పి. మునగాల మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీమండల ఉపాధ్యక్షులు మొలుగూరి వెంకటేశ్వర్లు, గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, పుల్లూరి వెంకటేశ్వర్లు, తాళ్లపాక వీరబాబు,మేరీగ వెంకటేశ్వర్లు,గంట బాబు, లంజపల్లి వినయ్ కుమార్,సిద్రా గణేష్ , దావీదు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిది



**చిలుకూరు మార్చి ఒకటి ప్రభాత వార్త**
మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని వారి త్యాగ ఫలితమే ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వర్గీకరణ సాధనకై జరుగుతున్న పోరాటంలో మరణించిన అమరవీరులకు మోనం పాటించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్దెల శ్రీను కందుకూరి గురుమూర్తి వెంకటి మల్లెపంగు చిరంజీవి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ స్టేషన్ కు చేరిన ప్రశ్న పత్రాల బండిల్స్



**నడిగూడెం, మార్చి1, ప్రభాతవార్త:**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభం ఈ మేరకు శనివారం ప్రశ్నాపత్రాల బండిల్స్ స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరాయి. సెట్ ఏ సెట్ బి ప్రశ్న పత్రాలు బండిల్స్ రావడంతో చీఫ్ సూపర్డెంట్లు, డిపార్టమెంటల్ ఆఫీసర్లు రోజువారీగా బండిల్సును బాక్సుల్లో పెట్టి సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. మార్చి 5 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నా యి. నడిగూడెంలో గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూని యర్ కళాశాలలో పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేశారు. నేడు సెట్ సి పరీక్ష ప్రశ్నాపత్రాల బండిల్స్ పోలీస్ స్టేషన్కు రానున్నాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిం డెంట్లు చింతలపాటి వాణి, శ్రీధర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కరాటే లో గురుకుల బాలికల ప్రతిభ

**)నడిగూడెం, మార్చి 1, ప్రభాతవార్త:**
మిర్యాలగూడలో మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో శుక్రవారం నిర్వహించిన కరాటే పోటీలలో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని,కరాటే బెల్ట్ సర్టిఫికెట్స్ ను పొందారు. ప్రధానోత్సవ సభ కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సినీ హీరో సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ స్వీకరించారు.పోటీలలో ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్ పొందిన పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి , సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు శనివారం బాలికలను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాల్గొన్న ప్రతి పోటీలో బాలికలు ప్రతిభను చాటుతున్నారని వారన్నారు. కరాటే మాస్టర్ క్రాంతి కుమార్ కూడా విద్యార్థులకు కరాటే లో మెలకువలను నేర్పుతూ విజయాలు సాధించేలా కృషి చేస్తున్నందుకు అభినందించారు.




## త్యాగంతోనే వర్గీకరణ కల సాకారం



**కోదాడ, మార్చి 1, ప్రభాతవార్త:**
మాదిగ అమరవీరుల త్యాగంతోనే మాదిగల చిరకాల కోరిక అయిన వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మాదిగ వాడలో వర్గీకరణకై అసవులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వర్గీకరణ సాధనకై జరుగుతున్న పోరాటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఎందరో మాదిగ ఉద్యమ వీరులను కోల్పోయామని మరణించిన అమరవీరులకు మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేసి మాదిగల చిరకాల కోరికను నెరవేర్చిందని, సాధించిన వర్గీకరణ మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్రహం మాదిగ, సీనియర్ నాయకులు కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, కాంపాటి పుల్లయ్య, మాతంగి శ్రీను, పంది వెంకటి, ఏర్పుల శ్రావణ్, పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, కాశయ్య, శ్రీను, చంటి, మనోజ్, గురునాథ్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**నడిగూడెం, మార్చి1, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నడిగూడెంలో పలు వీధుల్లో తాగునీటి సమస్య ఏర్పడడంతో అధికారులు శనివారం పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నారాయణపురం సమీపంలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ నుండి సక్రమంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజులుగా నీరు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. స్పందించిన మండల పరిషత్ అధికారులు పరిస్థితిని సమీక్షించి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నీరు సక్రమంగా అందేలా చేశారు. విద్యుత్ మోటార్ విషయంలో కొంతమేరకు ఇబ్బందులు ఏర్పడడంతో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక చొరవ చూపి సమస్యను పరిష్కరించారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**నడిగూడెం, మార్చి1, ప్రభాతవార్త:**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం జరపటం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి హక్కుల కోసం పోరాడి అమరులైన మాదిగ జాతి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల పార్టీ అధ్యక్షుడు మిట్ట గనుపుల మోషే, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు గురవయ్య, జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, లక్ష డప్పుల, వెయ్యి గొంతుల మండల ఇంచార్జ్ అభిమన్యు,తెల్లబెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ, వేణుగోపాలం గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకన్న, ప్రవీణ్, ప్రమోద్, నాగరాజు, ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాముకుంట గ్రామంలో బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు తప్పవు

*రాజాపేట, మార్చి 1 ప్రభాతవా*

పాముకుంట గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు కొనసాగిస్తే, అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు తప్పవని ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక హెచ్చరించారు. శనివారం పాముకుంట గ్రామంలో పలు ఇండ్లలో బెల్ట్ షాపులు కొనసాగిస్తున్నారనే అనుమానంతో సోదాలు చేశారు. వేలంపాట పాడినట్లు తెలియడంతో ఆమె మాట్లాడుతూ పాముకుంట గ్రామంలో అక్రమ మద్యం విక్రయించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేస్తామని, వేలంపాట



మరో తప్పిదమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజపేట మండలంలోని నాలుగు వైన్స్ దుకాణాల యజమానులకు ఇట్టి విషయాన్ని కూడా సిఐ తెలియజేశారు.




## మధు యాష్కి గౌడ్ అనుమతి లేని మల్లేష్ యాదవ్ ప్రచార కమిటీ నియామకం చెల్లదు

*మోటకొండూర్ మార్చ్ 1 ప్రభాతవా*

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ వ్యక్తి గత సహాయకుడి సహాయంతో మధుయాష్కి గౌడ్ లేటర్ ప్యాడ్ తీసుకొని తెలంగాణా రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులుగా మండల కేంద్రానికి చెందిన సిరబోయిన మల్లేష్ యాదవ్ ప్రింట్ తీసుకొని మధుయాష్కి నియమించినట్లు తప్పుడు ప్రచారం చేయడాన్ని తప్పుపడుతూ ఎంపిక చెల్లదని ఉత్తర్వులు జారీ చేశారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ తెలిపారు. ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలను,పార్టీ క్రమశిక్షణ చర్యలను అతిక్రమించి ఎవరు ప్రవర్తించిన తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, జిల్లా జనరల్ సెక్రెటరీ బొట్ల కవిత, గిరిబోయిన మల్కయ్య, వంగాల మల్లేష్ గౌడ్, ఎం డి లతీఫ్, సంగు శేఖర్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, మధు ఉమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ నేటి బాలలే రేపటి పౌరులు

*మోటకొండూర్ మార్చి 1 ప్రభాతవార్త*

నేటి బాలలే రేపటి పౌరులు అని,పిల్లలు చదువుతూ ఇతరులకు ఎలా బోదించాలో నేర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థానం అదిరోహించడానికి మార్గం సులువవుతుందని మోటకొండూరు మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా పాల్గోని మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని,ఈ దశలో ఉన్నత ఆలోచనలతో మంచి స్నేహితుల కలిసి చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ సందర్భంగా డి.ఇ.ఓగా యం యశ్వంత్,శాసనసభ్యులుగా బి.మణికంఠ,కలెక్టర్ గా ఎం.నిత్య,ఎంపీ గా పి.ప్రణత శ్రీ, ఎం ఆర్ ఓ గా చెక్క మోహన్, డి ఎస్ ఓ గా ఎం.ఆసియా



లు అధికారులుగా పాత్రలు పోషించి పలువురి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కలకోటి రాజగోపాల్,బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అచంట భాగ్య శ్రీ,అండాలు,మంచాల భవాని సుధారాణి, రాజశేఖర్ రెడ్డి,గండమల్ల విశ్వరూపం,నాతి మల్లేశం చొల్లేటి శ్రావణ్ కుమార్,బొట్ల శ్రీలత,కట్కూరి రమేష్,రేణుక తదితరులు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

*తుర్కపల్లి ,మార్చ్01 ప్రభాతవార్త*



పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెన్షన్ను ఎత్తివేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ వెనకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందని బీసీల పక్షాన పోరాటం తప్పేం కాదని, ప్రభుత్వం పునరాలోచన చేసి వెంటనే ఆయన సస్పెన్షన్ను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపురం మాజీ సర్పంచ్ హరినాయక్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మహదేవుని బాల్ లింగం, గ్రామస్తులు పాల్గొన్నారు

### ఎరగాని గురవయ్య ను సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

గరిడేపల్లి మార్చి 1 ప్రభాతవార్త : గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరగాని గురవయ్యను శనివారం పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి తెలిపారు. గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఎరగాని గురవయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయిస్తూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో గురవయ్యను సస్పెండ్ చేసినట్లు ఆయన వివరించారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

*నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త*



ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ , మండలంలోని సోమవరం గ్రామంలో ఎమ్ అర్ పి ఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల కుఘనం గానివాళులులు అర్పించారు,ఈ కార్యక్రమంలో ఎమ్ అర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ నేరేడుచర్ల మునిసిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , మాజీ కౌన్సిలర్ నాగయ్య నేరేడుచర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ నేరేడుచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ యశోద రాములు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇంజమూరు శ్రీకాంత్ , పట్టణ ఉపాధ్యక్షులు ఇంజమూరు వెంకన్న కార్యదర్శి యంజమూరు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూర్ రాజేష్ ,అమరారపు కార్తీక్ అమరారపు వెంకన్న, నందిపాటి శ్రీను, కొమ్ము బిక్షం నూక పొంగు నరేష్ రణపంగా నరసయ్య ఇంజమూరి సైదులు బాపట్ల రాములు వింజమూరు సైదులు, యండమూరి శ్రీరాములు ఇందుమూరి దుర్గాయ్య యంజమూరు శ్రీనివాస్ ఇంజమూరు సురేష్, పాల్వాయి ఉదయ్, నకిరేకంటి లక్ష్మణ్, పాల్వాయి సుదర్శన్, నందిపాటి స్టీఫెన్, నందిపాటి వైడోరియా, పెద్దపంగ సురేష్ బాబు, పెద్దపంగా రవి, పాల్వాయి శ్రవణ్, దూరపల్లి పవన్, పర్వతం మోష మహిళా నాయకురాలు నందమూరి వెంకటప్ప అమరారపు రామ నర్సమ్మ యంజమూరి ప్రమీల తదితరులు నివాళులర్పించారు

## రోజురోజుకు ఎండుతున్న పంట పొలాలు

### ఎమ్మెల్యే హామీ నెరవేర్చకపోవడంతోనే కష్టాలు

*రాజాపేట మార్చి 1 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో కాల్వల ద్వారా కాళేశ్వరం నీరు రాకపోవడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ నెరవేర్చకపోవడంతో ఎండిపోతున్న పంటల ఎకరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రాజపేట మండలం జలసాధన సమితి జేఏసీ అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఆరుగాలం శ్రమించి పండిస్తున్న రైతుల పంటలు ఎండిపోతున్న విషయాన్ని మీడియాకు తెలియజేశారు. 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులన్నీ నీటితో నింపుతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. దోమల సిద్ధులకు సంబంధించిన మూడు ఎకరాల పంట సేద్యంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రెండు ఎకరాలు ఎండిపోయాయని పశువుల మేతకు పంటను వదిలేసారని ఇలాంటి సంఘటనలు మండలంలో ఎన్నో ఉన్నాయని వారు అన్నారు.

## జోరుగా ఇసుక మాఫియా

*రాజపేట, మార్చి 1 ప్రభాతవార్త*

రాజపేట మండలంలో ఇసుక మాఫియా రెవెన్యూ అధికారుల సహకారంతో ఇష్టరాజ్యంగా జరుగుతోంది. దీంతో అటు పోలీసు, ఇటు ప్రజలు జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజు గత నెల 27వ తేదీ రికార్డు స్థాయిలో 14 ట్రాక్టర్లకు ఇసుక రవాణా అనుమతి ఇవ్వడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కలు తప్పి ఇసుక జరిగింది. ఈ విషయంపై ఇన్చార్జి తహసిల్దార్ కి చెప్పగా ఇసుక రవాణా అనుమతి కోసం తనకు నాయకుల నుండి తీవ్రవత్తిడి వస్తున్నట్లు చెప్పారు. వాగు నీరు ప్రవహిస్తున్నప్పటికీ ప్రత్యేకంగా జెసిబిలు పెట్టుకుని ఇష్టం వచ్చినట్లుగా ఇసుక రవానా చేసుకున్నారు. అత్యవసరం లేకున్నా ప్రభుత్వ అభివృద్ధి పనులు కాకున్నా 14 ట్రాక్టర్లకు ఇసుక అనుమతి ఇవ్వడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ డిప్యూటీ తాసిల్దార్ పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని రైతుల డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు.

## దాచారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

*నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త*



నేరేడుచర్లమండల దాచారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, జిల్లా విద్యాశాఖ అధికారిగా గంధం దీక్షిత, ప్రధానోపాధ్యాయురాలిగా రమ్యశ్రీ లతో పాటు పలువురు విద్యార్థులు పోషించిన పాత్రలు అలరించాయి, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వీనా రాణి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల్లో సమయపాలన , పని నైపుణ్యం వంటి సుగుణాలను పెంపొందించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్ , యడవెల్లిసత్యనారాయణ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

చండూరు,1మార్చి ,ప్రభాతవార్త:

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువగల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శనివారం ,స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యలో 15వ నెల పంపిణి చేయడం జరిగింది.ఈ నెల నుండి మరో పది మందిని పెంచి మొత్తం 30మందికి నిత్యావసర సరకులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు సంగు జానయ్య హాజరై మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో,సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న డా.కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయం, స్ఫూర్తి దాయకమన్నారు. మానవత్వానికి చేసే సేవ చాలా గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు విస్తృతం కావాలని ఆకాంక్షించారు. 15నెలలుగా ప్రతి నెల 1వ తేదీన ఇంతమంది నిరుపేదలకు



నిత్యావసర సరుకులు అందించడమనేది ఆమోఘమైన విషయమని కొనియాడారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువమందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని,రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆయన ఆశించారు.ఈ కార్య క్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు,లయన్ ఏను వెంకట్‌రెడ్డి,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య,బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.




# గీతా విద్యాలయంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం

చండూరు,1మార్చి ,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల గీతా విద్యాలయంలో శనివారం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తమతమ విధులు నిర్వర్తించి విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు అందించే సేవలను,గొప్పదనాన్ని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని,దేశ పౌరులను నిష్ణాతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని ఉపాధ్యాయ వృత్తిని పాఠశాల కరస్పాం డెంట్, ప్రిన్సిపల్ పోలోజు నరసింహచారి కొనియాడారు. చిన్నారులు ఒక్కరోజు అధికారులుగా, అనధికారులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు నిర్వర్తించిన విధులు సంతోషాన్ని, సంతృప్తిని కలిగించాయని, నిజ జీవితంలో మీరంతా ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని విద్యార్థులను ఆశీర్వ దించారు. ఒక్కరోజు ముఖ్యమంత్రిగా గండూరి సాయితేజ,విద్యాశాఖ మంత్రిగా చెరుపల్లి జ్యోతిర్మయి,డిఈవోగా సిద్ధి శ్రీనిధి,పాఠశాల కరస్పాండెంట్‌గా నర్సింగ్ నిధి,ప్రిన్సిపాల్‌గా ఎన్.నవ్య, శ్రీవాణి, ఉపాధ్యా యులుగా తదితర విద్యార్థులు వ్యవ హించారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తుమ్మలపెల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో వేలంపాట

చండూరు రూరల్,1మార్చి,ప్రభాతవార్త:



చండూరు మండలంలోగల శ్రీ పార్వతి పరమేశ్వరుల శ్రీ రామ లింగేశ్వరస్వామి దేవస్థానం బ్రహ్మోత్స వాలు వేలంపాట కర పత్రాన్ని శనివారం విడుదల చేశారు.ఈ జాతర బ్రహ్మోత్స వాలు 10నుండి 20వ తేదీ వరకు జరుగనున్నాయి. జాతర వ్యాపా రాల హక్కు నిమిత్తంగ బహిరంగ వేలం ప్రకటనను దేవస్థానం ఈవో అంబటి నాగిరెడ్డి ప్రక టించారు. ఈ వేలంపాటను సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. వేలంపాటలో పాల్గొనేవారు కొబ్బరికాయలకు రూ.10వేలు,లడ్డు,పులహోరకు రూ.5వేలు,కొబ్బరిచిప్పల సేకరణకు రూ.5వేలు డిపాజిట్ చేసి ఈ వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.వేలంపాట షరతులపై వేలంలో ఎక్కువ పాడినవారు వేలంపాట ముగిసిన వెంటనే డిపాజిట్‌తో కలుపుకుని పాడిన పాటలో సగభాగం డబ్బులు వెంటనే చెల్లించాలని ,మిగిలిన సగభాగాన్ని పాట జరిగిన మూడు రోజులలో చెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు,మాజీ సర్పంచులు,మాజీ డైరెక్టర్లు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చింతపల్లి,1మార్చి,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామానికి చెందిన జక్కుల పర్వతాలు ఇటీవల అకాల మృతి చెందగా,శనివారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,13 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనుగంటి గోవర్ధనాచారి,తీదేడు గ్రామ పిఏసిఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షులు మర్రు రామారావు,పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తంరెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,కాయితి బుచ్చిరెడ్డి,తీదేడు గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణగౌడ్,వీరమల్ల జగదీష్, వీరమల్ల వెంకటయ్య,సిమర్ల రాములు,రాశిక పాండయ్య,మర్ల రాములు,జక్కుల సాయిలు, మునగాల అశోక్,మెండె యాదయ్య,జక్కుల మల్లయ్య,జక్కుల రాములు,తదితరులు పాల్గొన్నార్రు

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

చింతపల్లి,1మార్చి,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొడుదుటి లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం అమరులైన మాదిగలను స్మరించుకుంటూ ,వారి ఆశయాలను సాధిస్తామని గుర్తు చేసుకుంటూ ,వారి త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పి ఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణమాదిగ,ఎర్ర జగన్ మాదిగ,జిల్లా ప్రచార కార్యదర్శి కురుమేటి వెంకటరమణ మాదిగ,దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరెకంటి యాదగిరిమాదగి,మండల నాయకులు కొడుదుటి శంకర్ మాదిగ, కొడుదుటి జంగయ్యమాదిగ,నరేష్ మాదగ,గ్యార యాదయ్య మాదగ,పోలె రాజు మాదిగ,సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల సైదులుమాదిగ, మండల అధ్యక్షులు భూషిపాక శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవం

మర్రిగూడ,1మార్చి ,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామ పాఠశాలనందు స్వపరిపాలన దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యా యులుగా, అధికారులుగా తమ విధులను నిర్వహించారు.డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిగా భాగ్యలక్ష్మి,జిల్లా కలెక్టర్‌గా సిహెచ్ దీక్షిత, డిఈవోగా ఎండి నజీర్ బాబా,ఎంపిడివోగా ఎల్ మునిచంద్,ఎంఈవోగా లక్ష్మి ప్రసన్న, కాంప్లెక్స్ హెచ్ఎం వి.తేజశ్రీ,హెచ్ఎంగా బి.ఆదిత్య తమ వేష ధారణలతో అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీశైలం,అమ్మ ఆదర్శపాఠశాల ,ఐర్మన్ ఎరుకొండ యాదమ్మ, ఉపాధ్యాయురాలు పి.స్వప్న పాల్గొన్నారు.చిన్నారులే అధికారులుగా, ఉపాధ్యాయులుగా మారడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిని అభినందించి సంతోషం వ్యక్తం చేశారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మునుగోడు,1మార్చి ,ప్రభాతవార్త:



మునుగోడు మండలం ఇప్పర్తి గ్రామ పంచాయతీలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బొజ్జ బాల నరసింహ మరణించగా,శనివారం ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,చీమల రాజు యాదవ్‌లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం,వారికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బూడిద లింగయ్యయాదవ్ అందించారు. రాజు యాదవ్ క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాస్‌యాదవ్, బొజ్జ మల్లయ్య,మేకల శ్రీనివాస్,కొత్త శంకర్ యాదవ్, దేవర యాదయ్య,బూడిద నరసింహ,చీమల లింగయ్య,నారగోని నరసింహ,సూరారపు యాదయ్య,రెవెళ్ల అశోక్,హెచ్.మల్లయ్య,బొజ్జ యాదగిరి,అనుముల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ వ్యాఖ్యల పట్ల హర్షం

చిట్యాల, మార్చి 1, ప్రభాతవార్త



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలపట్ల డిసిసి ప్రధాన కార్యదర్శి పూకల దేవదాస్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్లో నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన దిశా నిర్దేశం మాలో ఉత్తేజాన్ని నింపిందనీ అన్నారు. కార్యకర్తలు లేకుంటే పార్టీ మన గడ లేదని , పార్టీ కోసం కష్టపడిన వారికి, కొన్ని సంవత్సరాలుగా పార్టీ జెండాను భుజాల మోసిన వారికి తగిన న్యాయం జరగాలని గడిచిన 10 సంవత్సరాలుగా, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంతో పోరాడిన వారికి పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత దక్కాలని ,నామినేటెడ్ పదవులు ఇవ్వాలని , షోపుటపు రాజకీయాలు మానుకోవాలని సూచించిన తీరు 40 సంవత్సరాలుగా పార్టీ మారకుండా, కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ , పార్టీ కోసం పని చేస్తున్న మాలాంటి వారిలో ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చిందనీ అన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘననివాళులు

చిట్యాల, మార్చి 1, ప్రభాతవార్త



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అశ్రువులు బాసిన మాదిగ అమరవీరులకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం జరిగిన అనేక పోరాటాల్లో ఉద్యమాల్లో పాల్గొని ప్రాణాలను అర్పించినటువంటి మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి యొక్క ఆశయలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిట్టా రవి మాదిగ, ఏర్పుల సైదులు మాదిగ, మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణ మాదిగ, వడ్డేపల్లి బిక్షం మాదిగ, జోగు ప్రవీణ్ మాదిగ, వలిగొండ సత్యనారాయణ మాదిగ, మాంకాల శ్రీనివాస్ మాదిగ గంగారపు గణేష్ మాదిగ, చేగూరు మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారిన వేళ

నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 01



విద్యార్థులు ఉపాధ్యాయులుగా , అధికారులుగా మారి పరిపాలనా విధాలను తెలుసుకుని అనుకరించి పాఠశాలను నడిపించారు పివిఆర్ శ్రీ చైతన హై స్కూల్ విద్యార్థులు.నార్కట్‌పల్లి పట్టణంలోని పివిఆర్ శ్రీ చేతన హైస్కూల్ నందు శనివారం స్వాపరిపాలన దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి బాధ్యతతో కూడిన పదవులు నిర్వహించడం ఎంత క్లిష్టమైనదో తెలుసుకున్నారు,అని పాఠశాల ప్రిన్సిపాల్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు అధికారులు ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కని పరిపాలనా దక్షతలను ప్రదర్శించి ఆందరినీ ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో తాత్కాలిక ప్రధానోపాధ్యాయులుగా కట్టంగూరు శృతి వ్యవహరించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కొరకై అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కని నాటారు.అధికారులు, అనధికారులు అందరు కలిసి ర్యాలీగా బయలుదేరి నల్గొండ చౌరస్తా వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పుచ్చ కాయల సునీత వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జాస్మిన్,దోమల నాగలక్ష్మి,నంద్యాల లక్ష్మి, వై. మంజుల,నూనే నర్సింహా,మర్రి మంజుల,శోభ,నీలిమ,నవ్య,నోముల శ్రీను,ఉమరాజు తదితరులు పాలొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలి..ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 1



వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలను అందించి అందరి మన్ననలను పొంది ఆర్థికంగా ఎదగాలని నికరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం నార్కెట్‌పల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన "త్రిపుర హోటల్ "ను ఆయన ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.హోటల్ నిర్వహణలో నాణ్యతను పాటించి మంచి ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు.

# ఎంజీయూ విద్యార్థికి యునైటెడ్ హైదరాబాద్ సాహస స్కాలర్షిప్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 01



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల సిఎస్సి రెండవ సంవత్సరం విద్యార్థి అనిల్ చౌహాన్, యునైటెడ్ హైదరాబాద్ స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు. దేవర కొండ మండలం మర్రిచెట్టు తండా వాసి అయిన ఆకాష్ ఎంజియు ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి రెండవ సంవత్సరం చదువు తున్నారు. స్కాలర్షిప్ ద్వారా పరిశోధనకు అవసరమైన కంప్యూటర్ను కొనుగోలు చేసి ఉపకులపతి ఆచార్య కాజా అల్తా హుస్సేన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తా హుస్సేన్ అనిల్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేష్ పాల్గొన్నారు.

# ఉరుమడ్ల ఆడబిడ్డల వివాహాలకు కంచర్ల సోదరుల ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, మార్చ్ 01, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఇటీవల వివాహము చేసుకున్న ముగ్గురు పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు ఆగ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిలు ఏర్పాటు చేసిన పెళ్లి కానుకలను కమ్మలపల్లి సునీతకు రూ. 30వేలు, వేముల నీలమ్మ, పాలకూరి నీలమ్మలకు రూ.50వేల చొప్పున సమకూర్చిన రూ. 1.30 లక్షల నగదును ఆగ్రామ మాజీ సర్పంచులు సుంకరి యాదగిరి గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ లు స్థానిక పార్టీ నాయకులతో కలిసి శనివారం అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 2009 నుండి గ్రామంలో ఏ పేదింటి ఆడబిడ్డ పెళ్లి జరిగినా ఇప్పటివరకు అందిస్తున్న రూ.30వేలు కానుకలను రూ.50వేలకు పెంచినట్లు తెలిపారు. గ్రామంలోని ఆడబిడ్డల వివాహాలకు కానుకలు అందిస్తున్న కంచర్ల సోదరులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుంకరబోయిన నరసింహ యాదవ్, పాకాల లింగస్వామి, సుంకరబోయిన చిన్న నరసింహ, ఉయ్యాల నరసింహ, ఎండీ బషీరుద్దీన్, బెలిజ సత్యనారాయణ, ఆడెపు భిక్షం, రూపని నరసింహ, వేముల భిక్షం, సాగర్ల గంగరాజు, ఉయ్యాల భాస్కర్, కొత్త లింగస్వామి, నరాల రామకృష్ణ, మంటిపల్లి నాగరాజు, మర్రి భద్రయ్య, బోయ వెంకన్న, జలపాల యాదయ్య, పల్లపు రాములు తదితరులు పాల్గొన్నారు.




# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన.. నకిరేకల్ ఎమ్మెల్యే

నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 1



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 09వ వార్డుకి చెందిన మోరోజు మానస అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మరియునకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన మచ్చ రాములు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి గొల్లగూడెం గ్రామానికి చెందిన ముక్కాముల భద్రమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కట్ట లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

బీజేర్ ఫౌండేషన్ సభ్యులు బచ్చుపల్లి రామలింగారావు



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి।** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన కట్ట లింగయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితి దృశ్య తక్షణ ఖర్చుల నిమిత్తం పౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన బి జె ఆర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టేటి సైదులు మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను మాజీ వార్డు సభ్యులు కట్ట ధనరాజ్ బచ్చు పల్లి మునేందర్రావు గాదరి లక్ష్మయ్య పెద్ద మాల రామచంద్రు గుండాల సోమయ్య కందికంటి మారయ్య మరి ఎల్లయ్య తుమ్మల నాగేష్ పూల శ్రీకాంత్ రాచమల్ల సైదులు చింతపల్లి ప్రకాష్ రాచమల్ల జానయ్య గాదరి రవీందర్ మర్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి పరామర్శ

**చిట్యాల, మార్చి ।, ప్రభాతవార్త** మున్సిపాలిటీలోని ఒకటో వార్డు శివనేనిగూడెం గ్రామానికి చెందిన దామోరోజు వీరస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. ఎడ్ల మహలింగం యాదవ్, రుద్రవరం సహదేవులు, దాదే ఉపేందర్, దామరోజు మశ్చగిరి, అమరోజు సాయిబాబా లు మృత దేహం పై పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## నల్లగొండ వార్త

# పోటీలో ఉన్న అభ్యర్థులు పూర్తి సహకారాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి ।** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సవ్యంగా నిర్వహించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ,వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులతో తన చాంబర్లో సమావేశమై కౌంటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు విధానం, తదితర అంశాలపై తెలియజేశారు .ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏర్పాటు చేయనున్న టేబుళ్ల , చెల్లుబాటు అయ్యే ఓట్లు, కానీ ఓట్ల గుర్తింపు, తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఓట్ల లెక్కింపును నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం



సజావుగా జరిగేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అధనపు కలెక్టర్, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏ ఆర్ ఓ జె. శ్రీనివాస్,అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఈ సమావేశానికి సమావేశానికి హాజరయ్యారు

# విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి ।** శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు.డిస్కోర్స్ అంటే ఏంటి?అని ప్రశ్నించారు.ఇది గ్రామర్ లో ఒక భాగమని, డిస్కస్ అనే పదం ద్వారా డిస్కోర్స్ అనేది వచ్చిందని, అంశాల పై చర్చను డిస్కోర్స్ అంటారని తెలిపారు. విద్యార్థినులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు పుస్తకాలను ,వార్తా పత్రికలను బాగా చదవాలని ,ప్రత్యేకించి సంపాదకీయాలను చదవాలని ఆమె సూచించారు .అలాగే రోమిల్లా థాపర్, ఇందిరాగాంధీ వంటి మంచి ఉన్నతమైన వ్యక్తులు, ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ,కుటుంబానికి చేయూతగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె జర్నలిజం, క్రోమోజోమ్స్ , తదితర అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వంటగదిని, డైనింగ్, పరిసరాలను పరిశీలించి వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అపరిశుభ్రత కారణంగా ఏ ఒక్క విద్యార్థిని ఆసుపత్రి పాలు కాకుండా చూడాలని,బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ వాడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కాగా హాస్టల్ కు గ్యాస్ స్టవ్ లు కావాలని ప్రిన్సిపాల్ కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. ప్రిన్సిపల్ షాహిన్ షేక్,ఉపాధ్యాయినిలు ఉన్నారు.

# కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి కి శోకజ్ నోటీసు జారీ చేయాలని అధికారులు ఆదేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిప్పర్తి( నల్గొండ) ప్రభాతవార్త మార్చి ।** నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరికి షోకాజ్ నోటీసు జారీచేయాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, నల్గొండ చేరుకున్న వెంటనే రాజేశ్వర్ కి షో కాజ్ నోటిస్ జారీ చేస్తూ సమగ్ర శిక్ష ప్రకారం స్పెషల్ ఆఫీసర్ పాఠశాలలో ఉదయం 8 గంటల 45 నిమిషాల నుండి రాత్రి 7:30 వరకు పాఠశాలలో ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ పాఠశాలలలో ఉండకుండా, పాఠశాల సమయానికి ముందే వెళ్లిపోవడం పట్ల ఆమె విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నదని పేర్కొంటూ



ఇందుకుగాను రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కేజీబీవీ తనిఖి సందర్భంగా జిల్లా కలెక్టర్ కిచెన్, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి శుభ్రతను, విద్యార్థులకు అందించే భోజనానికి సంబంధించిన సరుకులు, కూరగాయలు అన్నింటిని పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్ధి చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థినిలతో పలు ప్రశ్నలు వేసి జాబులను రాబట్టారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజ్ఞాన విహారయాత్ర

**కట్టంగూర్, మార్చి ।, ప్రభాతవార్త** జన విజ్ఞాన వేదిక తెలంగాణ, పర్యావరణ పరిరక్షణ వేదిక సంయుక్తంగా విద్యా విజ్ఞాన విహారయాత్ర .. ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా




శనివారం మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్ అనే నినాదంతో నకిరేకల్ మండలంలోని నోముల, నెల్లిబండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగస్వాములను చేశారు. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా సన్ బాత్ నిర్వహించి, సర్ఫేస్ వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్, డైరీ ఫార్మ్ , సోలార్ కోల్డ్ స్టోరేజస్ , ఎలక్ట్రిక్ రీఛార్జ్ యూనిట్స్ చూపించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నంద్యాల హరీందర్, సులోచన, జన విజ్ఞానవేదిక తెలంగాణ కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి పిల్లలకు వ్యవసాయ విధానాన్ని క్షేత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శులు గంగాధరి భద్రయ్య, కోకిల,వంటెపాక నగేష్,నాగరాజు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కట్టంగూర్, మార్చి ।, ప్రభాతవార్త** మదర్ థెరీసా గ్రామీణ అభివృద్ధి సంస్థ నార్కట్ పల్లి సహకారంతో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మండలం లోని పామన గుండ్ల, ఇస్మాయిల్ పల్లి, ముత్యాలమ్మ గూడెం, దుగ్గిన వెల్లి, ఎర్రసాని గూడెం మహిళా సంఘ సభ్యులు పామన్ గుండ్ల రైతు వేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షురాలు జయసుధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా తమ ప్రతిభను కనపర్చాలన్నారు. మదర్ తెరిసా గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ పోలిశెట్టి జూలియన్ మాట్లాడుతూ మహిళలు మహిళా సంఘాల ద్వారా ఎంతో అభివృద్ధి చెందినారని, మహిళలు బయటికి వెళ్లకుండా తన సొంత పొదుపులతో కుటుంబ భారాన్ని పోషిస్తూ సమాజంలో మహిళలు ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, నవ్య, లుర్ధురాజ్, కుశలవ రెడ్డి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేసిన సిరిగద్దె విఠలాచారి

*దేవరకొండ, మార్చి 01, ప్రభాతవార్త:*



స్వర్ణకార సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దేవరకొండ పట్టణానికి చెందిన సిరిగద్దె విఠలాచారి ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ,జిల్లా నాయకులు ఆయనతో ప్రమాణం చేయించారు. దేవరకొండ పట్టణ కార్యవర్గ సభ్యులుగా, ప్రధాన కార్యదర్శిగా, 2 సార్లు అధ్యక్షులుగా సంఘం బలోపేతం కోసం పని చేసినట్లు విఠలాచారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ జ్యూవెలరీ షాపులతో ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోని చేయూత నివ్వాలని అన్నారు. స్వర్ణకారులు రాజకీయ, సామాజిక, ఆర్థిక ,విద్యా రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించగలుగుతామని చెప్పారు. స్వర్ణకార వృత్తిలో ఎదుగుతున్న వారిని ప్రోత్సహించాలని తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తూ సమస్యల పరిష్కారం కొరకు స్వర్ణకారుల తరఫున పోరాటం నిర్వహిస్తానని తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు, పలువురు స్వర్ణకారులు ఈ సందర్భంగా విఠలాచారికి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు హాలియా ఆదిత్య కేర్ హాస్పిటల్ ఉచిత గుండె వైద్య శిబిరం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 1:*



హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో నేడు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఎండి. డాక్టర్ నులక రవీందర్ రెడ్డి తెలిపారు. శిబిరంలో బి ఎం టి టెస్ట్, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలను ఉచితంగా చేయనునట్లు చెప్పారు. అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.

# యస్.యస్.బిసి టన్నెల్ ను పరిశీలించిన బిజెపి నాయకులు

**డిండి, మార్చి ।, ప్రభాతవార్త**



ఎస్ ఎల్ బి సి టన్నెల్ వద్దకు చేరుకొని అక్కడి స్థితిగతులను, పరిశీలించిన నిర్మల్ బిజెపి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభపక్ష ఉపనేత పాయల్ శంకర్, నిజామాబాదు అర్బన్ బిజెపి ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ. జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాధిక, ఎలకుర్తి జైపాల్, నర్సింహా రావు. సింకార్ సైదా, వావిల్ల అంజి, రాఘవేంద్ర, సాయి గౌడ్, సురేష్, రమేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకోవాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

పవిత్రమైన రంజాన్ మాసం ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లు పై అధికారులతో, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిం మతపెద్దలకి, ప్రజలకి ముందుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతూ మార్చి 2 నుండి మొదలయ్యే రంజాన్ మాసం సందర్భంగా ప్రతి గ్రామం లో, మున్సిపల్ వార్డు లలో మసీదు,ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, మురికి కాల్వలో ఉన్న చెత్త తొలగించి దోమలు లేకుండా స్ప్రే చేయాలని, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వీధి దీపాలు వెలిగేలా చూడాలని, అధికారులకి సూచించారు.ముస్లిం ఉద్యోగులు రంజాన్ మాసం లో ఉపవాసం చేయుటకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మినహాయింపు ఇవ్వాలని అధికారులకి సూచించారు.పండుగ రోజు పాలు ఎక్కువ సరఫరా చేయాలని,షాప్స్, హోటల్స్ ఎక్కువ సేపు ఓపెన్ చేసేందుకు మున్సిపల్, లేబర్, పోలీస్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.వార్డు లలో, గ్రామాలలో త్రాగునీరు ఎక్కువ సరఫరా చేయాలని అవసరం ఉన్న చోట ట్యాంకర్ల సహాయం ద్వారా నీరు సరఫరా చేయాలని తెలిపారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయాలని, ఆప్రోచ్ రోడ్లకి గుంటలు ఉంటే పుడ్చాలని



సూచించారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలుకాపాడుకొనుటకు , ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్ శాఖ అధికారులు పక్నడ్బది బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదవారికి ధానధర్మాలు,సేవ చేయాలని గంగ జమునా తెహజీబ్ లాగా హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావంతో జరుపుకునేలా మత పెద్దలు, శాంతి (పీస్ )కమిటీ సభ్యులు సహకరించాలని కోరినారు. తదుపరి ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ కబరస్తాన్ లో పిచ్చి చెట్లు తీపించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశం లో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, డి యం హెచ్ ఓ కోటాచలం, ఆర్డీఓ లు వేణుమాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డీఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు, ఇమామ్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు సైకిళ్ల బహుకరణ

*భువనగిరి ,మార్చి 1 ప్రభాతవార్త*

జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీ, ఆదర్శ , రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చి నెలలో జరగబోవు పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి, ఎంపిక చేయబడిన విద్యార్థిని విద్యార్థులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ,నిర్మాణ్ సంస్థ వారి సౌజన్యంతో సైకిళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు తదుపరి కోర్సు ను అభ్యసించుటకు ,ఆరోగ్య దారుఢ్యమునకు కూడా సైకిల్ ప్రయాణం ఎంత ఉపయోగపడుతుందని, వారికి ప్రోత్సాహకంగా ఉండుటకు సుమారు 70 సైకిళ్ళు పదవ తరగతి ఫలితాలు అనంతరము అందజేయడం జరుగుతుందన్నారు. మేము సైకిళ్ళతో రెడీగా ఉన్నాం. మీరు ఉత్తమ ఫలితాలు సాధించి సైకిళ్ళు బహుమతిగా పొందుటకు సంసిద్ధులు కావలసిందిగా విద్యార్థినీ విద్యార్థులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.



గంగాధర్ ,జిల్లా విద్యాశాఖాధికారి కే. సత్యనారాయణ , సహాయ సంచాలకులు ఎన్ ప్రశాంత్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు జే. శ్రీనివాసులు ,లింగారెడ్డి , రాధా , ఐఓసీఎల్ ప్రతినిధులు విశ్వేశ్వరరావు ,నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు రాజేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

## కలెక్టర్ త్రిపాఠి

*మాడుగులపల్లి, మార్చి 01 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని 2 నెలల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని ,కేజీబీవీని తనిఖీ చేశారు. అంతేకాక ప్రతిపాదిత తహసిల్దార్, ఎంపీడీవో, కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను తనిఖీ చేసిన అనంతరం 2 నెలల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు .అలాగే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాడుగులపల్లి సమీపంలోని 257 సర్వే నంబర్లో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణానికి ఎంపిక చేసిన 3 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణాలకు గాను 2 రోజుల్లో మ్యాపులతో సహా వివరాలు సమర్పించాలని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాకూబ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మాడుగులపల్లి తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ఉత్సాహభరితంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



*మేళ్లచెరువు మార్చి 1 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా శనివారం రాష్ట్ర స్థాయి మహిళల, పురుషుల కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు, భజన కోలాటముల పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. సత్యహరిశ్చంద్ర, చింతామణి, బాలనాగమ్మ సాంఘిక జానపద నాటికలు, నాటకములు, ప్రదర్శనలు అత్యంత ఘనంగాజరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,తహసిల్దార్ పోలేని జ్యోతి,ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ,ఎస్ఐ పరమేష్,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,కొట్టె పద్మసైదేశ్వరరావు,గాయం గోపిరెడ్డి,చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి,కాకునూరు భాస్కర్రెడ్డి,శెట్టి రామచంద్రరావు, ఇరిగెల రామకృష్ణారెడ్డి,బోగాల కొండారెడ్డి,గజ్జల శంకర్రెడ్డి,కాకునూరు వెంకటరెడ్డితోపాటు ధర్మకర్తలు,జాతర కమిటీలసభ్యులు, గ్రామ పెద్దలు,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో మెరుగైన వైద్య సేవలు అందిందించాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



*మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త*

పట్టణ పరిసర ప్రాంతాల్లో అధునాతనమైన వైద్య సౌకర్యాలతో అందుబాటులోకి వచ్చిన అవకాశాలను వినియోగించుకొని పేదలకుమెరుగైన నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారంపట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి రివర్ అసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలోని అత్యంత అధునికవైద్య సౌకర్యాలతో అందుబాటులోకి వచ్చిన సూపర్ స్పెషాలిటీ రివర్ అసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని, అందులో కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజి నెఫ్రాలజీ న్యూరాలజీ ఇలాంటి అతి ముఖ్యమైన వైద్య విభాగాల సేవలు అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు. వీటితో పాటు అత్యావసర వైద్య సేవలు నిరంతరం అందించేలా సామాజిక స్పృహతో సేవాదృక్పధంతో అందించాలన్నారు. అరోగ్యశ్రీ, ఈఎస్ఐ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. అసుపత్రి ఎండిఅంజిరెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సౌకర్యాలతో అన్ని అత్యవసర వైద్య విభాగాలు అందుబాటులో ఉన్న ఈ అసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి, గోదాల జానకీరామ్రెడ్డి, దేశిడి శేఖర్రెడ్డి, డాక్టర్ అంజిరెడ్డి రివర్ అసుపత్రి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

.మాడుగులపల్లి, మార్చి 01 ప్రభాత వార్త



మండలం లోని, చెరువుపల్లి ప్రాథమిక పాఠశాల లో, శనివారం నాడు విద్యార్థులు ఉపాధ్యాయులై, సహచర విద్యార్థుల కు, పాఠాలను బోధించి, వారిలోని ప్రతిభ పాఠవాలను ప్రదర్శించడం ఎంతో సంతోషంగా ఉందని, చిన్నారులు, తమ, తమ చిట్టి పొట్టి మాటలతో అందరిని అలరించినట్లు తెలిపారు,(డీఈఓ) జిల్లా విద్యాధికారిని గా సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బొడ్డు అఖిల, ఉపాధ్యాయు రాళ్లుగా కీర్తన, హాని చక్కటి ప్రతిభ కనబర్చినట్లు,తదితర విద్యార్థిని, విద్యార్థులు అలరించినట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టాలింగా రెడ్డి తెలిపారు. కార్యక్రమం లో సహచర ఉపాధ్యాయులు దేవికా, జ్యోతి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - మాజీ కౌన్సిలర్ మల్గం రమేష్

మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త

సేవా దృక్పధంతో జనయేత్రి అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని 44వ వార్డు మాజీ కౌన్సి లర్ మల్గం రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని సీతారాంపురంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్‌షరీఫ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూజనయేత్రి ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని వైద్యుల సలహాలతో నాణ్యమైన మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్లు లక్ష్మణ్, శ్రీనివాస్,యాదగిరి కృష్ణ, సతీష్, నవీన్‌లు ఉచితంగా బీపి, షుగర్, థైరాయిడ్ వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో రషీద్, షాహిర్, సీతారాం, రఫీ, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రూహీన, సైదమ్మ, రుబీనా, లక్ష్మి, ప్రసన్న, రాజేశ్వరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ నానో ట్రాక్టర్ ను ప్రదర్శించడం అభినందనీయం

తుర్కపల్లి, మార్చ్01 ప్రభాతవార్త

జనవరి నెలలో ఢిల్లీలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 లో మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ నానో ట్రాక్టర్ ప్రదర్శించడం అభినందనీయమని బైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత డాక్టర్ కస్తూరి శివప్రసాద్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు లూనావత్ అఖిల్, బానోత్ తరుణ్ లకు జ్ఞాపకతో పాటు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల పారితోషికాన్ని, నూతన పరిశోధనల ఆవిష్కరణ నిమిత్తం 50 వేల రూపాయల పారితోషికాన్ని గైడ్ టీచర్ కోట నవీన్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్చుకో, సంపాదించు ,సేవ చేయి అనే నినాదంతో సామాజిక బాధ్యతగా మా వంతు సహాయంగా ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని, భవిష్యత్తులో నిజంగా కష్టపడే వారికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, నూతన ఆవిష్కరణలు మేము ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, బైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బృందం పుల్లయ్య, కుర్మయ్య, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## సమన్వయంతో పనిచేస్తా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -మండల కార్యదర్శుల అధ్యక్షులు నూకల రవీందర్‌రెడ్డి


మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి అందరి సహకార,సమన్వయంతో పనిచేసి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతనఅధ్యక్షులు నూకల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీకార్యదర్శుల సమావేశంలో అయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని కుంటకిందితండా పంచాయతీ కార్యదర్శి(గేడ్-2)గా పనిచేస్తున్నఅయనను మండలంలోని 46 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అయనను ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినట్లుతెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పరిధిలో పనిచేస్తున్న తమకు ప్రభుత్వం నిర్ధేశించినలక్ష్యాలకనుగుణంగా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలైనా తాగునీటి సమస్య, డిఎస్‌అర్, ఇంటి అస్తి పన్నుల వసూళ్ల లక్ష్యాలు, నర్సరీలనిర్వహణ, పారిశుద్ధ్యంపై స్థానిక వాస్తవ పరిస్థితుల కనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందరూ గ్రామాల్లో అందుబాటులో ఉండి తమ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి సంబంధిత ఉన్నతాధికారుల సహకారంతో తోడ్పాటుతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగాఅయనను పంచాయతీ కార్యదర్శులు భద్రయ్య, కోడిరెక్క శైలజ, నరేష్, జగదీష్, రమణ, బంటు మహేష్, రాజశేఖర్, టంగుటూరి శ్రీను, పజ్జూరి శ్రీకాంత్, గాయత్రి, ప్రసాద్, వెంకన్న, విజయ్‌కుమార్, సైదులు, సతీష్, ఝాన్సీ,భవాని,లావణ్య, సంతోష,అన్నపూర్ణ, నిర్మిత, జెసీకి, రేవతి, వాణి తదితరులు అభినందించారు. తన ఎన్నికకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ బాధ్యతల నిర్వహణలో తమకు సహకరించాలన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త



కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించవచ్చునని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక బకాల్‌వాడ హైస్కూల్‌లో ఈనెల 2న నిర్వహించే నల్లగొండ జిల్లాస్థాయి టాలెంట్‌టెస్ట్ కరపత్రాన్ని ఎస్ఎఫ్ఐ నల్లగొండజిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్‌తో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతిభ పరీక్షలను పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్నాటి శ్రీను, నెహ్రూ, కె.శ్రీనివాస్, సైదానాయక్, నజీర్, నాయకులు జగన్‌నాయక్, అఖిల్, బన్నీ, వెంకటేష్,న్యూమాన్, విద్యార్థులు నందిని, పూజ, హిమబిందు, శ్రీనివాస్, గణేష్, వర్షిత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## దత్తాయిపల్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన

తుర్కపల్లి, 01 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## పోరాటాలతోనే రైతాంగ సమస్యలు పరిష్కారం

గరిడేపల్లి మార్చి 1 ప్రభాతవార్త :



పోరాటాలు నిర్వహించడం ద్వారానే రైతాంగం సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గానుగబండ గ్రామంలో శనివారం జరిగిన రైతు సంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని, పోరాటాలు నిర్వహించడం ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయే తప్ప వేరే మార్గం లేదన్నారు. ఆరు గాలం కష్టపడి ఎండనకా వాననకా, చేమటోడ్చి కష్టపడి పనిచేస్తున్న రైతుకు,కనీసం గిట్టుబాటు ధర చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. స్వామి నాదన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా కూడా ఆ సిఫారసులను నేటికీ ఆమోదించటం కానీ అమలు చేయడం కానీ చేయకపోవడం విచారకరమని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఢిల్లీ నడిబొడ్డున సంవత్సరాలు తరబడిగా రైతులు పోరాటాలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం రైతు లతోగానీ,రైతు నాయకులతో గానీ చర్చలు జరపకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. అంబానీ ఆదానీలకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, అందరికి అన్నం పెట్టే రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని ఆయన అన్నారు. రైతుల ఎరువుల, ఇతర పెట్టుబడి ధరలు, రోజు రోజుకు పెరిగి పోతున్నాయని వాటి ధరలు తగ్గాలన్న, రైతుకు గిట్టు బాటు ధర కావాలన్నా, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలన్నా రైతులంతా ఐక్యమై పోరాటాలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం రైతు సంఘం గ్రామ కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, పోకల ఆంజనేయులు, షేక్ నభీ సాహెబ్,గోధుమల అచ్చయ్య, ముండ్ల కోటయ్య, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, కీసర శేషమ్మ, నందిపాటి కాశయ్య, పోకల సాంబయ్య, జానపాటి శ్రీను, రెబ్బ లింగరాజు, మచ్చా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాకామ్రేడ్ పారేపల్లి ,మోహన్ రావు వర్ధంతి

*,నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త*

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ పారేపల్లి మోహన్ రావు ఐదవ వర్ధంతిని శనివారం నేరేడుచర్లలోని అరి బండి భవన్ లో ఘనంగా నిర్వహించారు, ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ మోహన్ రావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని చదువుకునే రోజుల నుండి ఎస్ఎఫ్ఐ ఉద్యమాలలోపాల్గొన్నార నీ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా హుజూర్ నగర్ ప్రాంతంలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడని అన్నారు సిపిఎం పార్టీ సభ్యుడుగా టౌన్ కమిటీ సభ్యుడుగా 30 సంవత్సరాలు నీతిగా నిజాయితీగా నేరడుచర్ల గ్రామంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడని, గ్రామపంచాయతీలో 3 పర్యాయవాలు వార్డు నెంబర్ గా సిపిఎం పార్టీ నుండి గెలిచి



గ్రామపంచాయతీలో పేదల పక్షాన సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేశాడని అన్నారు, ఈ కార్యక్రమానికి సిపిఎం టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిత్తలూరు సైదులు సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఎస్ కే ఆఫీస్ మొగిలిచర్ల రుద్రమ్మ సట్టు శ్రీను గుర్రం ఏసు కొండ వెంకటయ్య తాడోజు శ్రీను గుడుగుంట్ల సాలయ్య కొండ చిన వెంకులు , బుర్రి గోర్ల వెంకటయ్య కొమర రాజు గణేష్ వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా ఫ్యాడులు పంపిణీ

*నేరేడుచర్ల, మార్చి1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు దివంగత మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ ముడుంబై రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మంగతాయారు అందించిన పరీక్షా ఫ్యాడ్లు, కంపాస్ బాక్స్ లను శనివారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు జిలకర రామస్వామి, దిర్శించర్ల, నేరేడుచర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలప్రధానోపాధ్యాయులుపి సత్యనారాయణ రెడ్డి, బట్టమధు. క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,



ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణ రెడ్డి,సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిత్రంవిశ్వనాథం, ఉపాధ్యాయులు బి శ్రీనివాసరావు, ఏ అశోక్, జె శ్రీనివాస్, విజయ్ కుమార్, సైదా, నూర్జహాన్, రాములు, నెల్సన్, ఇందిరా, సబియా తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

*గరిడేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త*

:అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న గ్యాస్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని జిల్లా సిఐటియు నాయకులు ఎస్.కె యాకూబ్ డిమాండ్ చేశారు. గరిడేపల్లిలో శనివారం నిర్వహించిన మండల అంగన్వాడి టీచర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా గ్యాస్ బిల్లులు రాక అంగన్వాడి కేంద్రాల నిర్వహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు వారి వేతనాల నుంచి చెల్లిస్తూ కాలం వెళ్లదీస్తూ ఉన్నారని అయినా ఈ ప్రభుత్వం గ్యాస్ బిల్లు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 18000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. గ్యాస్ బిల్లులతో పాటు అంగన్వాడీ కేంద్రాల నిర్వహించే అద్దె భవనాలకు ఇవ్వాల్సిన అద్దెలు కూడా పెండింగ్లో ఉన్నాయని, ఈవెంట్స్ బిల్లు కూడా పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే చెల్లించాలని కోరారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలకు



రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్ కి మూడు లక్షలు, ఆయాలకు రెండు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సెల్ ఫోన్లతోనే డేటా మొత్తం ఆపరేటింగ్ చేస్తున్నారని, అంగన్వాడి టీచర్లకి వెంటనే ల్యాబ్ టాప్ లను అందించాలని, వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడి టీచర్, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు, కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

*గరిడేపల్లి మార్చి 1 ప్రభాతవార్త*

: ఇందిరమ్మ ఇల్లు కేటాయించే విషయంలో ముందు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని సిఐటియు గరిడేపల్లి పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు.



మండల కేంద్రమైన గరిడేపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడులేని ప్రతి కార్మికుడికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను ముందుగా కేటాయించాలని కోరారు. ఇంటి స్థలం లేని వారిని కూడా గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, అటువంటి లబ్ధిదారులకు ఇంటి స్థలాన్ని ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం నిరుపేద కార్మికులకు ఉపాధి కల్పించాలని, పేద కార్మికుల పిల్లల ఉన్నత చదువులను ఉచితంగా చదివించి వారికి చేయూత అందించాలని కోరారు. కార్మికుల కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెళ్ళికి లేబర్ కార్డు ద్వారా లక్ష రూపాయలు అందించాలని, పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కార్మికుని కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పనుల కోసం కార్మికులు ఉండి వేచి చూసే అడ్డాలను గుర్తించి అక్కడ షెడ్లు వేసి, మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్మికులు వంగూరు ఉపేందర్, ఎస్.కె సైదా హుస్సేన్, ఎం వెంకన్న, రాజు, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలనదినోత్సవం

*గరిడేపల్లి మార్చి 1 ప్రభాతవార్త :*

మండలంలోని అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా పాత్రలు పోషించి అలరించారు. ఉపాధ్యాయులుగా అధికారులుగా విద్యార్థులు పలు రకాల వేషాధారణతో తమ బాధ్యతలను నిర్వహించారు. డీఈవోగా రేయాన్ పాల్, ఎంఈఓ గా అఖిల్, హెడ్మాస్టర్ గా లేఖన్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సైదిరెడ్డి, ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు






# బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి

*నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త*

ప్రభుత్వం తీసుకువచ్చిన అడ్వకేట్ ఎమెండ్మెంట్ బిల్లు 2025 బిల్లు న్యాయవాదుల హక్కులను హరించే విధంగా ఉందని హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, న్యాయవాది, చిత్రం విశ్వనాథ్ విజ్ఞప్తి శనివారం అన్నారు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్లుగా ముగ్గురు కేంద్ర ప్రభుత్వం నియమించేవారు ఉండాలనే సవరణ బార్ కౌన్సిల్ పైన కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ కిందకే



వస్తుందని. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు చట్టంలోని నిబంధనలకు సంబంధించిన నియమాలను అమలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వవచ్చును అనే సవరణ బార్ కౌన్సిల్ మీద కేంద్ర ప్రభుత్వ పెత్తనం కిందకే వస్తుందని ఆరోపించారు,ఎవరైనా అడ్వకేట్కి మూడేళ్ళ శిక్ష పడి, హైకోర్టు గానీ సుప్రీంకోర్టు గానీ శిక్షను ఖరారు చేసినట్లయితే అతని బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు అవుతుంది అనే సవరణ ను వెనక్కి తీసుకోవాలని కోరారు,అడ్వకేట్స్ బార్ అసోసియేషన్లు క్రింది కోర్టులలో అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి ఏర్పడిన స్వతంత్ర సంస్థలని. వాటి ఎన్నికలను క్రమబద్ధీకరించే పేరుతో, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ నియంత్రణ కోసం, బార్ అసోసియేషన్ల పైన బార్ కౌన్సిళ్ళు కొంత ఆధిపత్యం తీసుకున్నాయనీ. ఇప్పుడు ఈ అడ్వకేట్ ఎమెండ్మెంట్ బిల్లు సవరణల ద్వారా బార్ అసోసియేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు, న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు

# రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



*హుజూర్ నగర్ టౌన్, మార్చి1, ప్రభాతవార్త :*

సూర్యాపేట జిల్లాలో అన్ని సహకార పరపతి సంఘాల్లో రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని లక్ష్మీ నరసింహ, శశి ఎంటర్ ప్రైజెస్, మన గ్రోమోర్ ఎరువుల దుకాణాలతో పాటు మండలంలోని వేపల సింగారం అమరవరం వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో యూరియా, పటాస్ నిల్వలతో పాటు ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని అన్నారు. రైతులకు యాసంగి సీజన్లో ముందస్తు నాట్లు వేయడం వల్ల చలి ఉండటంతో వరి పొలాల్లో ఎదుగుదల ఉండక ఒకటి లేదా రెండు యూరియా బస్తాలు ఎక్కువ వాడటం జరిగిందని దీనివల్ల యూరియా కొరత ఏర్పడవచ్చు అని పుకార్లు వచ్చాయి తప్ప ఎక్కడ యూరియా కొరత లేదన్నారు. రైతుల డిమాండ్ కు అనుగుణంగా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో 3682 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. వేసవి సీజన్లో రైతులు ఆఖరి దఫా యూరియా తో పాటు పొటాష్ కలిపి వేయ డం వల్ల వరి గింజ నాణ్యత పెరిగి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేసిన అధికారులు

*వలిగొండ మార్చి 1 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యమైన పౌష్టికమైన హారం అందజేసేందుకు అధికారులు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేయగా శనివారం కలెక్టర్ ఆదేశానుసారం తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మల్లెపల్లి ప్రాథమిక పాఠశాలలో, నయాబ్ తాసిల్దార్ పుష్ప రెడ్డరేపాక



పాఠశాలలో,ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి పైల్వానూర్ పాఠశాలలో, ఆర్ఐ మనోహర్ సంగం గ్రామంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## చెరువులని నింపి రైతుల పంట పొలాలను కాపాడతాం

*భువనగిరి రూరల్ మార్చి 1 ప్రభాతవార్త :*

బసవపురం ప్రాజెక్టు కాలువలకు తాత్కాలిక మరమ్మత్తులు చేసి నీళ్లు వదిలి మండల పరిధిలోని చెరువులు నింపుతామని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. శనివారం బస్వాపురం ప్రాజెక్టు నుండి గచ్చుబాయి చెరువు,కేసారం, బాలంపల్లి, చందుపట్ల, కుమ్మరిగూడెం, వీరవెల్లి చెరువులు నింపడానికి ఉన్న సమస్యలపై కాలువ వెంట పర్యటించారు.ముత్తిరెడ్డిగూడెం పరిధిలోని రైతులతో మాట్లాడి రైతుల యొక్క సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలువలకు తాత్కాలిక మరమ్మతులు చేస్తామని చెరువులు నింపడానికి రైతులందరూ సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు సానుకూలంగా స్పందిస్తూ తమ భూముల వద్దకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. వీలైనంత త్వరలో అట్టి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని చెప్పి రైతులకు



హామీ ఇచ్చారు. చెరువు దగ్గర రైతులతో మాట్లాడి రోడ్డు కటింగ్ చేసి గచ్చుబావి చెరువుకు నీళ్లు వెళ్లే విధంగా కాల్వ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ చైర్మన్ అవేస్ ఛీస్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, ఎండి మాజహార్ భాయ్, షాగంటి రామచంద్ర, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి పాండు, కాయితి వెంకటరెడ్డి సామల రవీందర్, రైతులు పాల్గొన్నారు.




## ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ చిన్న నాయక్ అదనపు బాధ్యతలు స్వీకరణ

*రామన్నపేట, మార్చి 1 ప్రభాతవార్త*

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా డాక్టర్ ఎం. చిన్న నాయక్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆస్పత్రి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈశ్వర్ అదనపు చదువుల నిమిత్తం గాంధీ మెడికల్ కళాశాల కు వెళ్లగా యాదాద్రి భువనగిరి జిల్లా డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ చిన్ను నాయక్ అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు సిబ్బంది డాక్టర్ చిన్ను నాయక్ కు స్వాగతం పలికి డాక్టర్ ఈశ్వర్ కు వీడ్కోలు పలికారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చిన్ను నాయక్ మాట్లాడుతూ వైద్యులు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి వీరన్న, శ్రీనివాస్, విజయలక్ష్మి, మాధవాచారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మోత్కూర్ మార్చ్ 1 ప్రభాతవార్త*



మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థి విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా రాజకీయ నాయకులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా పాలు పాత్రలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా మోత్కూర్ అమృత వర్షిని విద్యాశాఖ మంత్రిగా రోషన్ ఉప ముఖ్యమంత్రిగా కే సోను కలెక్టర్గా డి అర్చన తదితరులు తమ తమ పాత్రల్లో జీవించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలుగా వ్యవహరించిన సాయిపూజిత శ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు అరవిందరాయుడు అంజయ్య రాంప్రసాద్ వెంకటయ్య వెంకటాచారి ప్రవీణ్ కుమార్ లలిత కుమారి జయశ్రీ స్వప్న కవిత సుధీర్ కుమార్ మంజుల లింగయ్య ఆర్ వెంకటాచారి రవీందర్ రెడ్డి వెంకటేశ్వర్లు ఉప్పలయ్య రవికుమార్ శంకర్ అశోక్ విమలమ్మ వెంకటరమణ శశి కుమార్ రేవతి శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి

*బొమ్మలరామారం మార్చి 1 ప్రభాతవార్త :*



పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని భువనగిరి ఆర్టీవో కృష్ణారెడ్డి అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు మిడ్ డే మీల్స్ తనిఖీలలో భాగంగా మండలంలోని జలాల్పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మీల్స్ ను పరిశీలించారు విద్యార్థులతో పాటు విద్యార్థులు నడుమ కూర్చొని సంయుక్త భోజనం చేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని రుచికరంగా భోజనం ఉందని ఆయన అన్నారు ఇలాగే కొనసాగించాలని సూచించారు విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన మార్కుల కోసం సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు....

## చింత చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

*మోత్కూర్ మార్చి 1ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో చింత చెట్టు ఎక్కి చింతపండు తెంపుతుండగా చెట్టు పైనుండి జారిపడి ఏల్పుర వెంకటేశు (55) మృతి చెందాడు బంధువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశు మూట కొండూరు మండలం వర్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని శాకంపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ తన కూతురు ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చి వ్యవసాయ పనులు చేస్తున్నాడు పనిలో భాగంగా తన అల్లుడు మొలకల మహేష్ ఇంటి ముందు ఉన్న చింత చెట్టు ఎక్కి చింతపండు తెంపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు ములకల మహేష్ తండ్రి ఆరు నెలల క్రితం అనారోగ్య కారణంగా మృతి చెందాడు తన మామ చుట్టపు చూపుగా తన ఇంటికి వచ్చి చెట్టుపై నుండి మరణించడం తీవ్ర దుఃఖానికి లోనవుతున్నారు తన కూతురు ఇంటికి వచ్చి చనిపోవడంతో కొండాపురం గ్రామంలో తీవ్ర విషాద చాయలు అమ్ముకున్నాయి చనిపోయిన మృతదేయాన్ని రామన్నపేట ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు మోత్కూర్ ఎస్ఐ నాగరాజు తెలిపారు

## పూర్ణ గిరి నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

*భువనగిరి రూరల్ మార్చి 1 ప్రభాతవార్త*



:భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలోని సుదర్శన శ్రీ పూర్ణగిరి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో పాటు,సుగంధ ద్రవ్యాలతో నిజాభిషేకం, సహస్రనామార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు జ్యోషి పవన్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వపరిపాలనలో అలరించిన క్రిష్ణవేణి విద్యార్థులు

*రామన్నపేట, మార్చి 1 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలో విద్యార్థులు వివిధ పాత్రలలో అలరించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ వేషధారణలలో తమ పాత్రలకు తగ్గట్టుగా ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించి, తరగతి గదిలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా వి. వెంకటరమణ, ఆడిషనల్ కలెక్టర్ గా జె. చరణ్ కుమార్, డి ఈ ఓ గా హేమశ్రీ, ఎమ్మార్వో గా బి. మహావీర్, ఎమ్ ఈ ఓ గా పి. శ్రీజ, కరెస్పాండెంట్ గా వి. వర్షిత, ప్రిన్సిపాల్ గా కె.ఉషశ్రీ తమ పాత్రలు పోషించారు. అనంతరంజరిగిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించి బహుమతులు అందజేసారు

## మాదిగ అమరవీరులకు ఘణ నివాళులు

*భువనగిరి రూరల్ మార్చి 1 ప్రభాతవార్త*



మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురసక్కరించుకొని వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన దామోదర్, మహేష్ మాదిగ అమరులకు నివాళిులర్పించారు. మార్చి ఒకటిని అమరుల సంస్మరణ దినోత్సవంగా జరపాలని నిర్ణయించారు. ఎస్సీ రిజర్వేషన్ల సాధనకై 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో పరోక్షంగా ప్రత్యక్షంగా ఎంతో మంది అమరులైన వారిని స్మరించుకుంటూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వం లో జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి బోట్ల శంకర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాదిగ అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని 2000 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల 22 వేల ఉద్యోగాలు మాదిగలకు ఎస్సీ ఉపకులాలకు దక్కాయి దీనిని ఓర్వలేని కొద్దిమంది స్వార్థపరులు సాంకేతిక కారణాలను సాకుగా చూపి సుప్రీంకోర్టును ఆశ్రయించి అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బైరపాక నాగరాజు, బోట్ల శ్రీనివాస్, సంఘీ స్వామి, గుర్రం మహేందర్, ఇటికల శ్రీనివాస్, మీసాల ఉప్పలయ్య, పెరిమానుల స్వామి, వంగపల్లి చిరంజీవి, ఇటికల అశోక్, కందుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైకల్యం గుర్తింపుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో దివ్య దేవరాజన్**

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)




ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం)కార్డు కొరకు యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, డీఆర్డిఓ, డిడబ్ల్యుఓ, డిసిహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, ఐవిఆర్ఎస్ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి, 2025 మాసం నుండి అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబిలిటీ ఐడి ) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో సదరం క్యాంపులను నిర్వహించేందుకు 38 మెడికల్ బోర్డులను గుర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకునే విధానంపై మీసేవ నిర్వాహకులకు శిక్షణను ఇవ్వాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు.పీఎం కుసుం ప్రాజెక్ట్ కింద గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామీణ మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తు స్వీకరించి స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కలెక్టరేట్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, డీఆర్ డిఓ వివి అప్పారావు,డియడబ్ల్యుఓ కోటాచలం, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన ఆదర్శ రెడ్డి సంఘం సభ్యులు

.నూతనకల్.. మార్చి 01 ప్రభాత వార్త.



.మండల కేంద్రానికి చెందిన ఆదర్శ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి సంఘం అధ్యక్షులు కొమురవెల్లి విటల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బద్దం లింగారెడ్డి,దేవి రెడ్డి నర్సి రెడ్డి,ఇమ్మారెడ్డి మల్లారెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి,చిదుమల్ల గంగారెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి,దేవిరెడ్డి వెంకట్ రెడ్డి,భూరెడ్డి మధుసూదన్ రెడ్డి, బండారి రవీందర్ రెడ్డి,యాస చంద్ర శేఖర్ రెడ్డి,కోమటిరెడ్డి అమృత రెడ్డి,యాస సత్తిరెడ్డి,యాస సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్నకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

నాగారం మార్చి 01 ప్రభాతవా



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కి బీసీ కోట కింద ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన అంజయ్య పత్రిక ప్రకటనలో తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజాసేవ ధ్యేయంగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం సైనికుడిలా శ్రమిస్తున్న వెంకన్నకి ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్సీలలో బీసీ కోట కేటాయించాలని కోరారు. ఎమ్మెల్సీ కేటాయించినప్పుడే ఆయన పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి పార్టీలో తగిన ప్రతిఫలం దక్కినట్లు అవుతుందని ఆయన అన్నారు.

## ఇసుక రీచ్ ల నుండి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు

నూతనకల్.. మార్చి 01 ప్రభాత వార్త

మండలంలోని ఆయా గ్రామాలలో గల ఇసుక రీచ్ ల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను తరలించినట్లయితే వారిపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకొని వాహనం సీజ్ చేసి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని మండల తహసిల్దార్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని బిక్కుమల్ల ఇసుకను బుకింగ్ చేయగా ఆలస్యంగా ఇసుక అందుతుందని బుకింగ్ దారులు చేసిన ఫిర్యాదు మేరకు ఇసుక రీచ్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తము 9 వాహనాలు మన ఇసుక వాహనంలో నమోదైనవని, అందులో 5 వాహనములు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయకపోవడం వలన అవి బ్లాక్ కావడంతో మిగిలిన 4 వాహనాలు బుకింగ్స్ ఎక్కువగా రావడం వలన సరైన సమయంలో ఇసుకను అందించలేకపోతున్నాయని, నేడు మరొక 6 వాహనాలకు పర్మిషన్ ఇప్పించడం గురించి మైనింగ్ అధికారులకు సిఫారసు చేసినట్లు వారు తెలిపారు.కావున బుకింగ్ చేసుకున్నవారు కొద్దిగా సంయమనం పాటించాలని, మరొక ఐదు రోజులలో ఈ సమస్య పరిష్కారం చేయబడుతుందని వారు తెలిపారు.రెవెన్యూ, పోలీస్ టీములతో ఇట్టి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.



## మాదిగ అమరవీరులకు ఘన నివాళి

.నూతనకల్.. మార్చి 01 ప్రభాత వార్త.



.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ఎస్సీ వర్గీకరణ పై హామీ ఇచ్చి కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవ శాత్తు తీవ్రంగా గాయపడి మృతి చెందిన పొన్నాల సురేంద్ర మాదిగ,దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందిన భారతి మాదిగ ల చిత్రపటాలకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడినల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పాల్వాయి బాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుషరాములు మాదిగ లు హాజరై మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలు గా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మార్చి 1వ తేదీన మరణించడం జరిగిందని తెలిపారు.వారి ఆశయ సాధనకై తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సామాజిక వెనుకబాటుతనం జనాభా నిష్పత్తి ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చట్టం చేసి వెంటనే రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ వర్గీకరణ విజయాన్ని త్యాగధనులైన మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మీకాంత్ మాదిగ,ఉపాధ్యక్షులు గంట రవిశంకర్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి మనోజ్ మాదిగ,జాన్ విల్సన్ మాదిగ,సోమయ్య మాదిగ, ఇరుగు ముత్తయ్య మాదిగ, నకరికంటి మధుసూదన్ మాదిగ, తుంగతుర్తి డివిజన్ మహిళా విభాగం నవిల యశోద,ఇరుగు శ్రవణ్ కుమార్ మాదిగ, కొడిశాల లింగయ్య మాదిగ,గంట రామ కృష్ణ మాదిగ,పాల్వాయి లవన్ మాదిగ, పాల్వాయి గణేష్ మాదిగ,గంగదారి నవీన్,బత్తుల సురేష్,గంట సైదులు,గంట ఎల్లయ్య,జిల్లా శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై సస్పెండ్ ఎత్తివేయాలి

.మోతె .. మార్చి 1 ప్రభాతవార్త



ప్రభుత్వ లోపాల పై, ప్రజా సమస్యలపై అధికార పార్టీ ఎమ్మెల్సీ గా ఉండి కూడా ప్రశ్నిస్తున్నడనే అక్కసు తో తీన్మార్ మల్లన్న పై కుట్రలో భాగంగా కుంటి సాకు చూపుతూ సస్పెండ్ చేయడాన్ని తెలంగాణ యువజన సంఘం ఖండిస్తుందని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధా నకార్యదర్శి,తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్దక్షిణ తెలంగాణ కో ఆర్డినేటర్ అనంతుల మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై, అగ్ర నాయకత్వం పై అనేక సార్లు దూరా ్రపాలాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి వాళ్ళ పై ఏనాడు స్పందించని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించే గొంతుకలుగా చలామణి అయి, ప్రస్తుత ప్రభుత్వం లో పదవులు తీసుకోని, పెదవులు మూసుకున్న సోకాల్డ్ మేధావుల కంటే అధికార పార్టీ ఎమ్మెల్సీ గా ఉండి ప్రజా సమస్యల పై, బహుజన ప్రజల న్యాయమైన హక్కులపై, రాజ్యాధికార వాటా పై ప్రభుత్వ లోపాల పై నిరంతరం గళం విప్పుతున్న తీన్మార్ మల్లన్న ను సస్పెండ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే తీన్మార్ మల్లన్న పై సస్పెండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాల బండిల్స్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఈనెల ఐదు నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు రెండు సెట్లు ఏ , బి ,శనివారం డిస్టిక్ బల్క్ కేంద్రం నుంచి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాయి. ఈ ప్రశ్న పత్రాలను కస్టోడియన్లు బాల్లు శ్రీనివాస్,మేడ నిరంజన్ రెడ్డి,కర్నాటి శ్రీనివాసులు స్వాధీనం చేసుకొని ఆయా 13 సెంటర్లకు సంబంధించిన సీఎస్, డివోల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో తేదిల వారిగా భద్రపరిచారు. ప్రశ్న పత్రాలను భద్రపరచుట క్రమాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బాలు నాయక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా జాగ్రత్తగా ప్రశ్నాపత్రాలని భద్రపరచాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. ఆయా సెంటర్లకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు సరిపడా వచ్చాయా లేదా అనేది ధ్రువీకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. యాదయ్య, డాక్టర్ సైదులు, కేఎల్ నరసింహారావు,కృష్ణ, యాదగిరి, శ్రీనివాసులు, పుల్లయ్య, నరసింహారావు, ప్రసాద్,నవీన్ పాల్గొన్నారు.

## ఎండిన వరి పంట రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త



సాగునీటి వనరుల లేక తీవ్ర వర్షాభావంతో ఎండిపోయిన వరి పంటలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి న్యాయం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మందోళ్లగూడెం గ్రామ పరిధిలోని సింగరాయిచెర్వులో చప్పిడి భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులకు చెందిన వరి పంటలను ఆయన సందర్శించి పరిశీలించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటలు పూర్తిగా ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొండె శ్రీశైలం, చప్పిడి రాఘవరెడ్డి, ఇట్టబోయిన శేఖర్, నీల అంజయ్య, నీల రవి, కొండె రాజమల్లయ్య, చప్పిడి రాఘవరెడ్డి కళ్లెం రామచంద్రారెడ్డి, నీల శ్రీను తదితరులున్నారు.

## జైకేసారంలో విద్యుత్ వైర్ల చోరీ

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో విద్యుత్ మోటార్లకు చెందిన కాపర్ వైర్లు చోరీకి గురయ్యాయి. గ్రామానికి చెందిన మాదగోని రమేష్ తన వ్యవసాయ బావి వద్ద గల పొలానికి గోకారం చెరువు నుంచి మోటార్లను ఏర్పాటు చేసి నీటిని తరలిస్తున్నారు. తన మోటార్‌కు చెందిన సుమారు 20 మీటర్ల గల కాపర్ వైరు విలువ సుమారు రూ.3 వేలు ఉంటుందని, తన మోటార్‌తో పాటు గ్రామానికి చెందిన గంగదేవి వెంకటయ్య, వెలిగ నవీన్‌రెడ్డి, మాదగోని వెంకటయ్య, అన్నం రాజు, పెదకంటి మునలయ్య, వెంకటయ్య, బ్రహ్మ నర్సింహా, శంకరయ్య, చిన మల్లేష్, మైలారం మల్లయ్య, వెలిగ తిరుమలరెడ్డి, బక్క చద్రయ్య, గుండబోయిన కొండయ్య తదితరులకు చెందిన విద్యుత్ మోటార్ల వైర్లను చోరీకి గురయ్యాయని, తగిన విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం తంగడపల్లికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సరస్వతి, హర్విండ్, బాలాజీ, శివకుమార్, నానీ కృష్ణ, దీక్షిత, ధనుంజయ్య, శివప్రసాద్ తదితరులు ఒకరోజు పాటు ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా సమర్థవంతంగా తమ విధులు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జహంగీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు రాధిక, మంజుల, శ్రీరాములు, ప్రసన్న రాణి, అంగన్‌వాడి టీచర్లు లావణ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళ్లు

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం పాటు పడాలని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు శనివారం ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రామచంద్రం, బొడ్డు శ్రావణ్‌కుమార్, ఊదరి వెంకటేష్, గ్యార కిష్టయ్య, ఊదరి నర్సింహా, ఎర్ర శంకర్, ఆరుట్ల లింగస్వామి, బొడ్డు గణేష్, సుక్క కృష్ణ, రుద్రాల యాదగిరి, బోయ సృజన్ తదితరులున్నారు.

## చిమిర్యాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 1 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నాడని చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ దోనూరి జైపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గ్రామాభివృద్ధి కోసం రూ.20 లక్షలతో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.

## శ్రీస్వయంభు లింగమును దర్శించుకున్న వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి

మేళ్లచెరువు మార్చి 1 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును శనివారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, టివి.యాంకర్ ఆర్.శ్యామలారెడ్డి దర్శించుకుని అభిషేక కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. తదుపరి ఎద్దుల పందెములను తిలకించి5వ విభాగం ఎద్దుల పందేలను ప్రారంభించి ఎద్దుల పందెములవద్ద కొబ్బరికాయలు కొట్టారు. మేళ్లచెరువు జాతరను, ఎద్దుల పందెముల ఏర్పాట్లను చాలా గొప్పస్థాయిలో ఉన్నాయని అభినందించారు. ఆలయం తరుపున శ్యామలారెడ్డిని సత్కరించి శివపార్వతుల చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొట్టె పద్మనైదేశ్వరరావు,చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డితోపాటు ధర్మకర్తలు,ఎద్దుల పందేల కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాదిగ అమరులకు నివాళులర్పించిన నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 1 ప్రభాతవార్త



ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొని మాదిగ హక్కుల సాధనలో అమరులైన మాదిగ సోదరులకు శనివారం పట్టణంలోని ఎమ్మార్పీ ఎస్ కార్యాలయంలో పలువురు నాయకులు నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాను గోపి మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి హక్కులకై పోరాడి అమరులైన సోదరుల త్యాగాలు వెల కట్టలేనివని అన్నారు. వారి త్యాగాల ఫలితం త్వరలో వర్గీకరణ జరిగి మాదిగ జాతి లక్ష్యాలు నెరవేరే రోజు రానుందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ సాధించి తీరుతామని అన్నారు. వర్గీకరణ విషయంలో ఏర్పాటు చేసిన షమీ అక్తర్ ఏకసభ్య కమీషనర్ రిపోర్ట్‌లో లోపాలను సరిచేసి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెరిగ మట్టపల్లి మాదిగ,ఎంజెఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర,హైకోర్టు న్యాయవాది బాలాజీనాయక్,ఎమ్మార్పీ ఎస్ ప్రధాన కార్యదర్శి చడపంగు విజయ్,ఎంజెఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్,పేరుపంగ అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## వచ్చే బడ్జెట్‌లో బిసి కార్పోరేషన్లకు నిధులు పెంచాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో అమలు చేసే రాష్ట్ర బడ్జెట్‌లో బిసి కార్పోరేషన్లకు అధిక నిధులు మంజూరు చేసి బిసి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన అన్ని కార్పోరేషన్లకు నిధులు కేటాయించక వాటిని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న బిసిలలో వెనుకబాటుతనం పోవాలంటే ప్రభుత్వం బిసి వర్గాల సంక్షేమంకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కుల గణన చేపట్టి బిసిల్లో ఉన్న నిష్పత్తుల ప్రకారం చట్టసభలలో, స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి నాయకులు ఎన్నికల ముందు బిజెపి జపం చేపట్టి ఇప్పుడు అధికారం వచ్చిన తర్వాత సంక్షేమం మరిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కులసంఘం నాయకులు యల్లావుల రమేష్,చిలకరాజు శ్రీను,జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హుజూర్‌నగర్ రూరల్,మార్చి1,ప్రభాతవార్త:



మండలంలోని లక్కవరం ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు.ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రిగా స్వాతిక, కలెక్టర్ గా విక్కీ,డీఈవోగా శ్రీనిధి,ఎంఈఒ గా అఖిల,హెచ్ఎం గా రితిక,అటెండర్ గా హరీష్ వ్యవహరించారు.విద్యార్థులే అధికారులుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కటి పాఠాలను బోధించారు. కాంప్లెక్స్ హెచ్ఎం పెనుగొండ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. చక్కటి క్రమశిక్షణను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, రామనాథం,టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆంజనేయుని నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన

హుజూర్‌నగర్ రూరల్,మార్చి1,ప్రభాతవార్త:

మండలంలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నాగవల్లీ దళాలతో ఆంజనేయునికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. శనివారం వేకువజామున ప్రాతఃకాల పూజ, అర్చనల అనంతరం అర్చకులు స్వామివారిని ఆరాధిస్తూ నిత్యపూజలు ఘనంగా జరిపారు. స్వామివారిని సింధూరంతో అలంకరించి మాన్యుసూక్త అభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన,అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు,బెల్లం,నారికేలం,పులిహోర దద్దోజనం లను నైవేద్యంగా సమర్పించారు.భక్తులకు గోత్రనామాలతో అర్చనలు జరిపించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు . ఈ పూజల్లో నల్గొండజిల్లా దేవాదాయ సహాయకమిషనర్ భాస్కర్‌శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయ అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి, అళహరి నర్సింహాచార్యులు ,మూడుంబై అన్వేష కుమారాచార్యులు , భక్తులు, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారిని కలిసిన గుండాల పూజారి

గుండాల, మార్చి 1 ప్రభాతవా ర



_కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ కాశి అన్నపూర్ణేశ్వర స్వామి దేవాలయాల్లో శిథిలమైన గరుడ స్తంభాలను తొలగించి నూతన గరుడ స్తంభాల ఏర్పాటు కొరకు జిల్లా ధర్మాదాయ దేవదాయ శాఖ అధికారి అనుమతి కోరుతూ మండల కేంద్రానికి చెందిన ఉప్పల రమేష్ శర్మ జిల్లా అధికారుని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పురాతన కాలం నాటి దేవాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, గ్రామస్తుల దాతల సహకారంతో అవసరమైన నిధులు సమకూర్చుకొని గ్రామస్తులు సహకారంతో ఆ దేవాలయాలను పూర్వ వైభవం తేవడానికి గ్రామస్తుల కుల సంఘాల ఆధ్వర్యంలో గరుడ స్తంభాల ఏర్పాటు కొరకు నిధులు సమకూర్చుకొని నూతన గరుడ స్తంభ లు ఏర్పాటు చేయడానికి జిల్లా దేవాదాయ ధర్మ శాఖ అధికారి అనుమతి కోరుతున్నట్టు తెలిపారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

గుండాల ,మార్చి 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ గుండాలలో శనివారము స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా ఒక్కరోజు తమ పాత్ర చక్కగా పోషించారు. సీఎంగా ఎండి బషీర్, ఎంపీగా అన్నెపర్తి చరణ్,ఎమ్మెల్యేగా కొడపర్తి మహేష్,కలెక్టర్ గా ఏ కరుణశ్రీ,, ఎండి ఆఫ్రీన్, డి ఈ ఓ గా ఎం ప్రవళిక, ఎంఈఓ గా ఈ తేజశ్రీ, ప్రధానోపాధ్యాయులు మేకల సాత్విక వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ముగింపు సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థుల నైతిక విలువలు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని విద్య ఒక్కటే మనల్ని ఉన్నత స్థానంలో నిలబెట్టగలదని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు జి బాలరాజు, జే .రామకృష్ణ, కే రవి, ఆర్ భాగ్యలక్ష్మి, కే ఉపేందర్ రావ్, ఎం కృష్ణయ్య, పి ఝాన్సీ రాణి, పి రాణి, ఎండి నిజాం, జి .శిరీష, వి కృష్ణవేణి, ఎం గంగాభవాని, ఐ కవిత, ఆర్ నర్సమ్మ, మరియు సి ఆర్ పి దేవన బోయిన లింగయ్య , మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

బీబీనగర్, మార్చి 1 ప్రభాతవార్త:

మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు గాయం బాల రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదుల్లో రూపొందించబడుతుందని, మంచి పౌరుడిగా రూపుదిద్దబడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా వి శ్రీజ,డీఈవోగా కె. శ్రీహిత, ఉపావిద్యాధికారిగా బి. వినయ్, హెడ్ మాస్టర్ గా వి. లక్ష్మి రేణుక, ఎంఈఓ గా ఆర్ శివాని, సర్పంచ్ గా సి హెచ్ మేఘన, ఏపిపిసి చైర్మన్ గా ఎన్ ప్రవళిక, ఉపాధ్యాయులుగా వ్యవరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి. నర్సిరెడ్డి, కె జ్యోతి, విద్యుల్లత, ముక్కెర్ల యాదయ్య, శ్రీనివాస్,ఉమా, అశోక్ రెడ్డి, ఎస్. కుమారస్వామి, మమత, అనిత, బాపూరాజు,శశికళ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉచిత వైద్య పరీక్షలలో పాల్గొనాలి

భువనగిరి రూరల్ మార్చి 1 ప్రభాతవార్త :

భువనగిరి జిల్లాలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం టీమ్ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి చూపు పరీక్ష (రీఫ్రాక్టివ్ ఎర్రర్స్ స్క్రీనింగ్) కార్యక్రమం కొనసాగుతోంది. ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమైనపునః పరీక్ష ప్రక్రియలో 28 ఫిబ్రవరి నాటికి 1,205 మంది విద్యార్థుల్లో తుది నిర్ధారణ చేపట్టారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవఖానాలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జాతీయ అంధత్వ నియంత్రణ సంయుక్త సంచాలకుడు డాక్టర్ మోతిలాల్ నాయిక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్ లు పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 34,400 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించగా, వారిలో 2,785 మంది విద్యార్థుల్లో కంటి చూపు లోపాలు గుర్తించగా కంటి చూపులో లోపం ఉన్న విద్యార్థులకు రీస్క్రీనింగ్ నిర్వహించి 1,205 మంది విద్యార్థులకు రీస్క్రీనింగ్ చేశారని, మిగిలిన విద్యార్థుల పరీక్షలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ స్క్రీనింగ్‌లో దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు అవసరమైన వైద్య సహాయం అందించడంతో పాటు, ఉచితంగా కళ్లజోడు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మోతిలాల్ నాయక్ జెడి మాట్లాడుతూ, పిల్లల దృష్టి లోపాలను ముందుగానే గుర్తించడం ద్వారా విద్యా జీవితంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కంటి చూపు లోపాలను నిర్లక్ష్యం చేయడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడనుందని, ఈ స్క్రీనింగ్ ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ముగిసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయ ఉత్సవాలు

రాజాపేట, మార్చి 1 ప్రభాతవార్త



రాజపేట మండలం సింగారం గ్రామంలో నాలుగు రోజుల జరిగిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఉత్సవాలు ముగిసాయి. సింగారం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా అగ్నిగుండాలు తొక్కడం పెద్ద గొలుసు తెంపడం అన్నప్రసాదరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెన్నూరు చంద్రశేఖర్ గుర్రాల నరేష్ యాదవ్ సింగర్ పోచయ్య జాప నరసింహులు బొల్లు కొమురయ్య పారుపల్లి రాంరెడ్డి బోనాల కరుణాకర్ అత్తిలి శ్రీకాంత్ గ్రామ ప్రజలు ఇతర గ్రామాల ప్రజలు, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తుర్కపల్లి ,మార్చ్01 ప్రభాత వా ర్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులు నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా వల్లపు రుచిత, ఎమ్మెల్యేగా మార్కాపురం కావ్య శ్రీ, ఎంపీగా వాంకుడోత్ అర్జున్, జిల్లా కలెక్టర్ గా అంగడి దీక్ష, జిల్లా పరిషత్ చైర్మన్ గా పెండెం లక్ష్మి ప్రసన్న, డిప్యూటీ కలెక్టర్గా మీసాల కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఆకుల సత్యలక్ష్మి, ఎంపీడీవో గా బర్ల నవీన్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిగా తలారి అభిలాష్, ప్రధానోపాధ్యాయులుగా పెండెం ఉదయ్ కుమార్ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసాచారి, పలుగుల సతీష్ కుమార్, ధూళిపాల జ్యోతి, ముసుకుల సుజాత ,చింతలపూడి విశ్వేశ్వరరావు, భాశెట్టి విష్ణు, బండి మధుకర్ ,బీరవెల్లి హరిత, రాజమైన అంబాజీ, ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, మల్లెం చంద్రమోళి పర్యవేక్షించారు



## రాజపేట మండలాన్ని కరువు ప్రాంతం గా ప్రకటించాలని బిజెపి డిమాండ్

రాజాపేట, మార్చి 1 ప్రభాతవార్త



రాజాపేట భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సమస్యల పై శనివారం తహసీల్దార్, ఎంపిడిఓ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని, అదే విధంగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, పొట్టి మరి వాగు నుండి వృధాగా పోతున్న నీరును వెంటనే రాజాపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులను నింపాలని, అదేవిధంగా బోరు బావులు ఎండిపోయినందున రైతు పొలాలు ఎండిపోతున్నందుకు వ్యవసాయశాఖ అధికారులు పర్యటించి రాజపేట మండలం ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే ఆదుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో నీటి తొట్లు ఏర్పాటుచేసి మూగజీవుల దాహం తీర్చి కాపాడాలని డిమాండ్ చేశారు రాజపేట మండలానికి కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మాజీ మండల అధ్యక్షులు కాయితీ బాలరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, గాండ్ల నర్సింగ రావు, గోపగాని యాదగిరి, కుమ్మరి లక్ష్మణ్, భూరుగు శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, బూక్య శ్రీను నాయక్,కాకల్ల నవీన్, మాయకోటి రాజు, జెన్న సిద్దులు, అంకతి భాస్కర్, బొంగోని నర్సింహా, జెట్ట సిద్దులు, ఐరేణి శ్రీధర్, కోయ ఉపేందర్, పెంట నాగరాజు, పుప్పాల నరేష్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ అమరవీరుల దినోత్సవం

ఆలేరు మార్చ్ 1 ప్రభాతవార్త



ఆలేరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఎమ్మార్పీఎస్ నాయకుడు తాటికాయల నరేందర్ మాట్లాడుతూ మాదిగ అమరుల త్యాగాలను జాతి ఎన్నడూ మర్చిపోదని అన్నారు వర్గీకరణ చట్టాన్ని సాధించి వారికి ఘన నివాళులు అర్పిస్తామని అన్నారు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపితం చేయాల్సిన బాధ్యత మాదిగ విద్యార్థుల మీద ఉందని అన్నారు భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ స్వతంత్ర రాజకీయాలు చేసి ఎస్సీ ఎస్టీ, బీసీలకు రాజకీయ న్యాయం సామాజిక న్యాయం చేస్తుందని అన్నారు జాతి కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల కోసం మోనం పాటించి నివాళులు అర్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గూడెపు మధు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కందుల రమేష్,సంగి మైసయ్య, నరేష్,కందుకూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

మఠంపల్లి. మార్చి 01 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మాంన్టు ఫోర్ టు హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారుదీనిలో భాగంగా యూకేజీ పూర్తి చేసుకున్న 90 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. దీనికి వి. వెంకయ్య గౌడ్ ఎంపీడీవో శంకరపల్లి, ఎన్ .వీరలింగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబరాబాద్, బి మంగమ్మ డి ఈ టి జి ఎస్ పి డి సి ఎల్ హైదరాబాద్, ఏ వెంకటాచారి ఎంఈఓ మఠంపల్లి, ప్రిన్సిపాల్ వినోద్ రెడ్డి, బ్రదర్ లుర్ద్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ... విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, పట్టుదలతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా లక్ష తులసీ బిళ్వార్చనలు, అభిషేకములు

**మేళ్లచెరువు మార్చి 1 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు శనివారం కళ్యాణ బ్రహ్మోత్సవ ముల కార్యక్రమాల్లో భాగంగా లక్ష బిళ్వదళములతో అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు,పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయమునకు రూ.22 లక్షల 33 వేల 311 లు రాబడి.....ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,సహాయ కమీషనర్ భాస్కర్‌లు మాట్లాడు తూ నేటి వరకు దేవాలయమునకు తైబజార్ ద్వారా, దర్శనముల టికెట్ల ద్వారా రూ.22లక్షల 33వేల 311 లు రాబడి వచ్చిందని స్థానిక గ్రామీణ బ్యాంకులో గల దేవాలయ ఖాతాలో జమ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ఒరుగంటి



నర్సింహారావు,గుగులోతు పద్మ,మామిడి గణేష్,కర్నాటి సత్యనారాయణ రెడ్డి,ఉనూన్రు వెంకటేశ్వర్లు,చినపంగు చినబాబు,చాగంరెడ్డి గోవిందారెడ్డి,సుంకరబోయిన చందర్‌రావు,పందిరి నాగిరెడ్డి,పసుపులేటి శంభయ్య,ఉప్పతల శంకర్,భావన వెంకటేశ్వరరావు,కమతం శ్రీనివాసరావు,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కౌలు రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 1 ప్రభాతవార్త**




కౌలు రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వల్ల వారి సంక్షేమంలో వెనుకబడ్డారని తెలంగాణ కౌలుదారుల రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి, దేవాదాయశాఖ నుంచి భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్న రైతులను వారి సంక్షేమాన్ని రెండు ప్రభుత్వాలు మరిచాయని విమర్శించారు. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రాష్ట్రంలో ఎక్కువ భూమిని సాగు చేసేది కౌలు రైతులేనని వారి సమస్యలు పరిష్కరించకుంటే సేద్యానికి దూరం కావడం వల్ల ఆహార పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈనెల 3న సోమవారం కోదాడ పరిధిలోని బాలాజీనగర్‌లో గల ఎల్ఐసి ఏజెంట్ల ఫెడరేషన్ కార్యాలయంలో రాష్ట్ర కౌలు రైతుల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు,ప్రధాన కార్యదర్శి పశ్య పద్మలు పాల్గొంటారని కౌలు రైతులంతా ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్,నాయకులు యల్లావుల రమేష్,బంటు శ్రీనివాస్,కుడితొట్టి స్వామి,జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నా పత్రాలు

**నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త**



ఈనెల 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్ష పత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిండెంట్ వెంకటరమణ, డివో శ్రీనివాస్ రెడ్డిలు భద్రపరిచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలో భాగంగా ఈనెల 5నుండి 22వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో స్థానిక స్పందన జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్, గరిడేపల్లి లోని కస్తూరిబా పాఠశాల, పాలకిడు మండలంలోని గుడుగుంటపాలెం బాలికల గురుకుల పాఠశాలలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు 360. ద్వితీయ సంవత్సరం 360 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు, ఈ పరీక్షలకు 16 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమని, పరీక్షా కేంద్రం వద్ద, 144 వసెక్షన్ అమలు లో ఉంటుందని పేర్కొన్నారు

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన యాదగిరీషుని వార్షిక బ్రహ్మోత్సవాలు

### -ఆకట్టుకున్న గరికపాటి నర్సింహారావు ప్రవచనాలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు -2025 శనివారం అంగరంగ వైభవం గా ప్రారంభమయ్యాయి. ఈ నెల 11వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు



జరగనున్నాయి. కాగా మొదటి రోజు అయిన శనివారం ఉదయం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం శ్రీవిశ్వక్సేనపూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం కార్యక్రమాలు పాంచరాత్రామ సాంప్రదాయానుసారంగా ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చకస్వాములు, పారాయణీకులు, అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం నిత్యఆరాధనల అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మృత సంగ్రహణం, అంకురారోపణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.



బ్రహ్మోత్సవాలలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సహస్రావధాని పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.గరికపాటి నరసింహారావుచే నృసింహ వైభవం అనే ఆధ్యాత్మిక ప్రవచనములు నిర్వహించారు. ఈ ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం కొండపైన ప్రధాన కార్యాలయం ఎదుట ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్యశిభిరం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు తెలిపారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 1, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం రైతు సంఘ నేతలతో హుజూర్ నగర్ తహసిల్దార్ నాగార్జునరెడ్డి కి వినతి పత్రం అందించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యంచేస్తుందని విమర్శించారు ఎంతోమంది రైతులకు నేటికి రైతు రుణమాఫీ కాలేదని ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.3 ఎకరాల వరకు రైతుబంధు నిధులు వేసామని ప్రకటన చేస్తున్న అర ఎకరం,ఎకరం ఉన్న రైతులకు కూడా చాలామందికి డబ్బులు జమ కాలేదన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని నెలలు గడుస్తున్నా ప్రభుత్వం పేర్కొన్న రూ 500 బోనస్ నేటికీ రైతులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చి రైతులకు మద్దతు ధర లేక అల్లాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చిక్వింటాకు 25 వేల అందించే విషయంలో ప్రభుత్వం నోరు మెదపడం లేద న్నారు. ప్రాథమిక సహకార సంఘాల్లో దొడ్డు రకం యూరియా, పురుగుల మందులు సరిపడా అందుబాటులో లేవన్నారు. వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాల న్నారు ఈకార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వట్టేపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, పిఎసిఎస్ డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, రైతు సంఘం నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు,రేపాకులవెంకన్న,గణపవరపు శ్రీను, చిన్నం వీరమల్లు,పంగ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి కొరకు బీజేపీ నేతల వినతి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహక అధికారి కి అఖండ జ్యోతి గురించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్.. మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మినరసింహ స్వామి యొక్క బ్రహ్మోత్సవాల ప్రారంభ సమయంలో హైదరాబాద్ లోని బర్కత్పురా నుండి యాదగిరిగుట్ట వరకు అఖండ జ్యోతిని తీసుకురావడం ఆనవాయితీగా వస్తుందని, అయితే ఈ యొక్క స్వామి వారి ప్రతిమ ను గతంలో చెక్ పోస్ట్ దగ్గర ఏర్పాటు చేసేవారని, యాదాద్రి ఆలయం పునర్నిర్మాణం తర్వాత అక్కడ ఈ యొక్క ప్రతిమ పెట్టేందుకు వీలు లేకుండా నిర్మాణం చేశారని, అప్పటినుండి ఆ యొక్క ప్రతిమలను నిమజ్జనం చేయడం లేదా తిరిగి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల భక్తుల యొక్క మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటాయని, గతంలో కూడా చాలాసార్లు ఈ విషయం మీద అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయితే దేవస్థాన కార్యనిర్వాహక అధికారిని కలిసి ఆ యొక్క ప్రతిమలను సింహద్వారం వద్ద ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ సెల్ నెంబర్ రచ్చ శీను,బిజెపి జిల్లా కార్యదర్శి అచ్చయ్య, బిజెపి మండల మాజీ అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఆకుల దేవేందర్, సుధగని శివ బండకింది సాయి కర్రే శ్యాము సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్



**చిట్యాల రూరల్, మార్చ్ 01, ప్రభాతవార్త :** విద్యార్థులకు స్వయంగా అనుభవం కల్పించేందుకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు చిట్యాల మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పానుగోత్ సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్కరోజు హెచ్.ఎం, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులుగా ప్రత్యేక అలంకరణలో పాఠశాలకు వచ్చి వివిధ హోదాల్లో తమ హావభావాలు ప్రదర్శించి మెప్పించారు. ఉపాధ్యాయులుగా తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు తమ తమ సబ్జెక్టులు బోధిస్తూ కొందరూ.. పాఠశాల మైదానంలో క్రీడాపోటీల్లో నిర్వహిస్తూ మరికొందరు విద్యార్థులు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారు. హెచ్ఎంగా మామిడి అక్షిత, ముఖ్యమంత్రిగా మణితేజ, ఉపముఖ్యమంత్రిగా తేజ, హోంమంత్రిగా అనిల్, ఎంపీగా డి. అక్షయ, ఎమ్మెల్యేలుగా బిందు, సాయి, ఎమ్మెల్సీగా సోని, జిల్లా కలెక్టర్ గా శ్రీకృతి, సర్పంచిగా హెచ్. అక్షిత, తహసీల్దార్ గా శివకుమార్, ఎంపీడీవోగా అరుణ్ కుమార్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా మధుప్రియ, జిల్లా విద్యాధికారిగా నీలిమ, మండల విద్యాధికారిగా భవాని పాఠశాల, తరగతుల నిర్వహణను స్వయంగా పర్యవేక్షించారు. తరగతి గదుల్లోని విద్యార్థులకు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులుగా వలిగొండ నర్మద, కొండ అలేఖ్య, బాగం మహలక్ష్మి, బొమ్మగోని ప్రత్యూష, రొండి చైతన్య, పూజ, వైష్ణవి, రేణుక, ప్రణీత, ప్రసన్న, మిన్ను, నందిని, నిషా, విద్యాసందేశ్, మెట్టు శశికుమార్, పీఈటీలుగా త్రినేత్ర కళ్యాణ్, విశ్వాంత్, తేజ్ కుమార్, అక్షిత్ తమ విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులుగా వ్యవహరించిన వలువురు విద్యార్థులు ప్రత్యేక వాహన శ్రేణిలో పాఠశాలకు రాగా స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి, పాఠశాల హెచ్ఎం సైదానాయక్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, నాయకులుగా మారి బోధించడం, పర్యవేక్షించడం వల్ల కలిగే అనుభూతులు, ఎదురయ్యే ఇబ్బందులు ఎలా ఉంటాయో స్వయంగా తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. విద్యార్థులు కూడా స్వపరిపాలనలో తమ అనుభవాలను పంచుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలయ్య, బాలకృష్ణ, అష్రాఫ్, మాధవి, చంద్రశేఖర్, గఫార్, విద్యా వాలంటీర్లు శ్రీలత, నవ్య, సుష్మిత, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి ఎం ఎస్ పర్సన్ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 1 :** ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార, మార్కెటింగ్ సొసైటీ పర్సన్ ఇంచార్జిగా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ శనివారం పదవీ బాధ్యతలను చేపట్టారు. డిసిఎంఎస్ ల పాలక వర్గ కాలపరిమితి గత నెల 25 న ముగిసినందున రాష్ట్ర సహకార మరియు రిజిస్ట్రేషన్ కోపరేటివ్ సొసైటీల కమిషనర్ ఉమ్మడి నల్గొండ జిల్లా డి సి ఎం ఎస్ పర్సన్ ఇంచార్జిగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శనివారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ పర్సన్ ఇంచార్జిగా పదవి బాధ్యతలను చేపట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ పర్సన్ ఇన్చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కు జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేడి సురేష్ కుటుంబానికి ప్రసన్నరాజ్ ఆర్థిక సహాయం



**కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన మేడి సురేష్ గత కొంత కాలంగా కిడ్నీలు చెడిపోయి డయా లసిస్ చేయించు కుంటూ ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని శనివారం రాష్ట్ర బి.ఆర్.యస్. నల్లగాటి ప్రసన్న రాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ యొక్క ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండల్, మాజీ పి.ఏ.సి.యస్. చైర్మన్ నూక సైదులు, జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, మేడి ఇద్దయ్య, మేకల చిన ఇదయ్య, మేడి చిన వెంకన్న, మాతంగి యాదయ్య, దాసరపు చంద్రయ్య, మాగి కృష్ణయ్య, మేడి వెంకన్న, సతీష్, జానయ్య, వి.ఇదయ్య, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త



ఇటీవల మృతి చెందిన రెడ్డిపల్లి ప్రతిమ జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, ప్రభుత్వ టీచర్ రెడ్డిపెల్లి సైదులు, మాజీ వార్డు సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఉపకరణాల పంపిణీ

**చిట్యాల రూరల్, మార్చ్ 01, ప్రభాతవార్త :** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో క్లబ్ సెక్రెటరీ రేగులగడ్డ నర్సింహా గౌడ్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన పరీక్ష ఉపకరణాలు పరీక్ష ప్యాడ్లు, జ్యామెట్రి బాక్స్, పెన్నులు, పెన్సిళ్ల తదితర సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో సాధించిన మార్కులతోనే భవిష్యత్ కు మంచి మలుపు అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ కష్టపడి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, వారి శ్రమను అర్థం చేసుకుని మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి వారికి, పాఠశాలకు మంచిపేరు



తేవాలని కోరారు.ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ ఉపాధ్యాయులతో కలిసి నర్సింహాను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, జాయింట్ కార్యదర్శి పంతంగి కరుణాకర్ గౌడ్, డైరెక్టర్ సైదులు గౌడ్, గంగాపురం భాస్కర్ గౌడ్, నరేందర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలి

వెలిమినేడు వైద్యాధికారి ఉబ్బు నర్సింహ



**చిట్యాల రూరల్, మార్చ్ 01, ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని వెలిమినేడు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ అన్నారు. పోషణ మాసాన్ని పురస్క రించుకొని చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1లో శనివారం గర్భిణి శాంతికి సీమంతం నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త ఎస్. పరమేశ్వరి ఆధ్వర్యంలో పూలు, పండ్లు అందజేసి గాజులు తొడిగి సీమంతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గర్భిణులు పోషకాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. వ్యాధుల బారిన పడకుండా నిత్యం రోగనిరోధక శక్తి కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్ వో శ్రీనివాస చక్రవర్తి, శ్రీనివాస్, ఏఎన్ఎంలు పార్వతి, అండాలు, ఆశాకార్యకర్త ఆమని, ప్రధానోపాధ్యాయుడు పంతంగి కరుణాకర్ గౌడ్, ఉపాధ్యాయులు చేపూరి దయాకర్, జయంతిమాల తదితరులు పాల్గొన్నారు.

## భార్య భర్తల మధ్య ఘర్షణ.. భార్య మృతి

**దేవరకొండ, మార్చి 01, ప్రభాతవార్త:** భార్య భర్తల మధ్య జరిగిన గొడవలో భర్త భార్యను తోసేయడంతో ఆమె తల వెనుక బాగాన తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని ముదిగొండ గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తెం లక్ష్మయ్య, వెంకటమ్మలు భార్యాభర్తలు వీరికి ఇద్దరు కుమారులు హైదరాబాదులో నివసిస్తున్నారు. వెంకటమ్మ భర్త లక్ష్మయ్య తో కలిసి ముదిగొండ గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ మద్యం తాగుతూ అప్పుడప్పుడు గొడవలు పడుతుండేవారని శుక్రవారం రాత్రి కూడా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగి లక్ష్మయ్య వెంకటమ్మను బలంగా తోసేయడంతో ఆమె అక్కడే కిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వారి కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసం

దేవరకొండ, మార్చి 01, ప్రభాతవార్త:

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఇద్దరు మహిళలను మోసం చేసిన సంఘటన దేవరకొండ పట్టణం బిఎన్ఆర్ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం మదన్న కృష్ణ అలియాస్ వేణుగోపాల్ రెడ్డి అను వ్యక్తి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ప్రభుత్వ ఉద్యోగి నని నమ్మించి బిఎన్ఆర్ కాలనీలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని గత ఐదు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. అతడు అదే కాలనీకి చెందిన మూడవత్ స్వాతి, షేక్ తబ్రిజ్జ లకు ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. దీంతో అతని మాయ మాటలను నమ్మిన స్వాతి రూ. 14 లక్షలు, తబ్రిజ్జ రూ. 12 లక్షలు ఇచ్చారు. ఈ క్రమంలో వారి వద్ద డబ్బులు తీసుకొని ఈ మాయ కేటుగాడు పరార్ అయినట్లు తెలిపారు. మోస పోయామని భావించిన బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## శ్రీ శ్లోక పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే సంబరాలు

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 1:*



హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్లోక స్కూల్లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులచే అద్భుతమైన ప్రదర్శనలు విద్యార్థులు తయారు చేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఆర్కపల్లి ఆంజనేయులు సిఐ వికారాబాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. శ్రీ శ్లోక స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు విద్యార్థులు తయారు చేసినటువంటి శాస్త్ర, సంకేత పరిజ్ఞానమైన విషయాల గురించి వారు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇంత చిన్న వయసులోనే ఇలాంటి ప్రయోగాత్మకమైన విషయాలను తెలియపరచుతున్న విద్యార్థులు కార్యక్రమాలు చేపట్టి గొప్ప స్థాయికిరావాలని విద్యార్థులని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గుజ్జర్ నవీన్,ప్రధానోపాధ్యాయులు డేవిడ్ విల్సన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా... స్వపరిపాలన దినోత్సవం

*చిట్యాల రూరల్, మార్చ్ 01, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం ఉల్లాసంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. అదేవిధంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు అద్భుతంగా పాఠాలు బోధించారు. హెచ్ఎంగా బాగం సాత్విక, జిల్లా కలెక్టర్ గా బాగం శ్రీకృతి, జిల్లా విద్యాధికారిగా పాకాల చైతన్య, మండల విద్యాధి కారిగా తిర్మలదాసు జ్ఞానేశ్వర్ పాఠశాల, తరగతులను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా లోడె శివం, పాకాల మాన్వశ్రీ, పాకాల సంపత్, మామిళ్ల యశ్వంత్, గోపగోని శ్రీవరుణ్, రూపని సారిక, రేగులగడ్డ రక్షిత్ వ్యవహరించి విద్యాబోధనతో మైమరిపించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్యాద అశోక్ రెడ్డి, ఉపాధ్యాయురాలు ఎం. ధనలక్ష్మి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 1*

సమాజంలో మారుతున్న రోజురోజుకు పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని యువత అభివృద్ధి పథంలో ముందకు సాగాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా మాజి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో శేఖర్ స్టూడియో మిక్సింగ్ యూనిట్‌ను నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.యూనిట్ నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ శ్రీపతి గణేష్, పుట్ట మోహన్ రెడ్డి, నార్కట్ పల్లి ఫోటో స్టూడియో అసోసియేషన్ అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ, వెంకట్ రెడ్డి బొబ్బిలి రాజా గౌడ్,ఆదిమల్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## బద్దం కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 1*

మండలంలోని అమ్మనబోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజి సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి మాతృమూర్తి అకాల మరణం పటన సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ



సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు దుబ్బాక శ్రీధర్, బొబ్బలి దేవేందర్, కర్నాటి ఉపేందర్,నర్సింహ్మ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## రైతు సంఘంలో సభ్యులుగా చేరండి

*చిట్యాల రూరల్, మార్చ్ 01, ప్రభాతవార్త :*



రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న తెలంగాణ రైతు సంఘంలో రైతులు సభ్యులుగా చేరాలని ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించటంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, రైతు సంఘం మండల నాయకులు నెలికంటి నర్సింహ, పంది నరేష్, అరూరి శంభయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి మోహన్ రెడ్డి, యాదిరెడ్డి, లింగారెడ్డి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని కోసం ఆగిన అభినేత

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక హోటల్ వివేరా వద్ద సినీ నటుడు సుమన్ తల్వార్ గారు మిర్యాలగూడ లోని గురుకుల పాఠశాల విద్యార్థుల కరాటే ప్రోగ్రాం లో పాల్గొని విద్యార్దులకు సర్టిఫికెట్స్ అందజేసి తిరుగు ప్రయాణంలో తన అభిమాని తెలంగాణ సుమన్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పురం సంతోష్ కుమార్ కోసం కొద్ది సేపు ఆగారు.తన కోసం ఆగిన సుమన్ తల్వార్‌కు ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిరుమర్తి సైదులు,గోపాలయపల్లి గ్రామీణ వైద్యుడు ఏళ్ల చారి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తమ్మ మృతి పట్ల సంతాపం.. ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 1*



మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి వెంకన్న తల్లి మేడి ముత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి,వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బుత్ రెడ్డి వెంకటరెడ్డి,మాజీ ఎంపిటిసి బొడిగె నరసింహ, మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య,యాదవ సంఘం అధ్యక్షులు నలబోతు సత్తయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుత్త నర్సిరెడ్డి,మాజీ వార్డ్ మెంబర్లు చెరుపల్లి రఘుపతి,సోమనబోయిన యాదయ్య,చిరుమర్తి నరసింహ (డబ్బు),మేడి గోపాల్,మంద లింగయ్య,బుర్రి మల్లేష్,చిరుమర్తి నరసింహ,కాంగ్రెస్ నాయకులు చిరుమర్తి అశోక్, బొడిగె స్వామి,చిరుమర్తి ఉపేందర్,చిరుమర్తి యాదయ్య,చిరుమర్తి నరసింహ,బింగి శ్రీను,లక్ష్మణ్,చిరుమర్తి బిక్షం,చిరుమర్తి రమేష్,పెంజర్ల మహేష్,పొట్టపంగి విజయ్,సోమనబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాములును పరామర్శించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 01*



నార్కట్ పల్లి పట్టణానికి చెందిన మంద రాములు శుక్రవారం రోడ్డు ప్రమాదానికి గురై స్థానిక కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న నార్కట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ హాస్పిటల్‌కి వెళ్లి ఆయనను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట రాములు కుమారులు శంకర్, శ్యామ్,కుమార్ తదితరులు ఉన్నారు.

## పరీక్ష ఫీజులు చెల్లించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 01*

ఎంజియూ డిగ్రీ 2,4,6 సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్, 1,3,5 సెమిస్టర్‌ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజు మార్చి 20 లోగా చెల్లించాలని,100 రూపాయల అపరాధ రుసుముతో మార్చ్ 22 లోగా చెల్లించాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## చంద్రశేఖర్‌ను పరామర్శించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 1*



మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి చంద్రశేఖర్ (శర్మ) ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు.శనివారం నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ పబ్బుతిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసి బొడిగ నరసింహ,యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య తదితరులు ఉన్నారు.